గురువారం
20 మార్చి
2025

పేజీలు : 06
సంపుటి : 04
సంచిక : 112

TELTEL/2021/81079
ఆంధ్రప్రదేశ్

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం
ఎడిటర్ : అనిల్ కుమార్

హైదరాబాద్ | CIRCULATED FROM TELANGANA AND ANDRAPRADESH

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

# నాడు-నేడు పేరుతో విద్యావ్యవస్థ పతనం

**గత ప్రభుత్వ హయాంలో దిగజారిన ప్రమాణాలు**
**టీచర్ల బదిలీల్లో రాజకీయ నాయకుల జోక్యం నిషేధం**
**నాణ్యమైన విద్యను అందించేలా పక్కాగా చర్యలు**
**మండలిలో విద్యావ్యవస్థపై వాడీవేడీ చర్చ**
**మంత్రి లోకేశ్, బొత్స మధ్యమాటల యుద్ధం**



**అమరావతి,మార్చి19:** పాఠశాలల హేతుబద్ధీకరణపై సభలో ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి నారా లోకేష్, మండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ మధ్య మాటల యుద్ధం కొనసాగింది. గత ప్రభుత్వ హయాంలో విద్యా ప్రమాణాలు పూర్తిగా వెనుకబడి పోయాయని, 'నాడు-నేడు' పేరుతో విద్యా వ్యవస్థను పతనావస్థకు చేర్చారని టీడీపీ సభ్యులు మండిపడ్డారు. విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడానికి గత ప్రభుత్వమే కారణమని మంత్రి లోకేష్ అన్నారు. మంత్రి లోకేష్ వ్యాఖ్యలపై వైసీపీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేట్ పాఠశాలలకు వెళ్ళారనడం సరికాదని, మంత్రి గారికి ఈ లెక్క ఎక్కడి నుంచి వచ్చిందో తెలియడం లేదని బొత్స పేర్కొన్నారు. ఉపాధ్యాయుల బదిలీల్లో రాజకీయ నాయకుల జోక్యం ఉండకూడదు. విద్య ప్రమాణాలు పెంచేందుకు కొత్త సంస్కరణలు తీసుకు వస్తున్నాం. ఐదవ తరగతి పిల్లలు రెండవ తరగతి తెలుగు చదవటానికి కూడా ఇబ్బంది పడుతున్నారు. విద్యార్థులపై పూర్తిగా దృష్టి పెట్టాం. ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించి సమస్యలు లేకుండా చూస్తున్నాం. తరగతి గదుల్లో -టె-క్నాలజీని జోడించి విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా క్లాసుల నిర్వహణకు చర్యలు చేపట్టాం. వచ్చే ఏడాది నుంచి తల్లిదండ్రులకు విద్యార్థుల రిపోర్ట్ కార్డులు పంపిస్తాం. నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందేలా చర్యలు తీసుకుంటాం. విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడానికి గత ప్రభుత్వమే కారణమని మంత్రి లోకేష్ వ్యాఖ్యలపై మండలి విపక్ష నేత బొత్స మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేట్ పాఠశాలలకు వెళ్ళారనటం సరికాదు. మంత్రికి ఈ లెక్క ఎక్కడి నుంచి వచ్చిందో తెలియడం లేదు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పటి నుంచి ఏనాడూ 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల నుంచి ప్రైవేట్ పాఠశాలలకు బదిలీ అయిన సందర్భం లేదు. సౌకర్యాలు లేవనడం కరెక్ట్ కాదు. సౌకర్యాలపై సభ్యులందరినీ తీసుకెళ్లి స్టడీ టూర్ పెట్టండి. 2014-19 మధ్య స్కూల్స్ ఎలా ఉన్నాయి, 2019-24 మధ్య ఎలా ఉన్నాయో పెద్దలతో గ్రామసభలు పెట్టి చర్చిద్దాం. ఒక్కో ప్రభుత్వానికి ఒక్కొక్క విధానం ఉంటు-ంది. తెలుగు మీడియంతో పాటు- ఇంగ్లీష్ మీడియం కూడా ప్రోత్సహించాలన్నదే మా విధానం. ప్రాథమిక విద్య నుంచి టోఫెల్ విద్యను నేర్పించడం.. ఇంగ్లీష్ మీడియంలో ఐబి విద్యను అందించడం.. సెంట్రల్ సిలబస్ సిబిఎస్ఈని ప్రవేశపెట్టాం. మొన్న 80??? మంది విద్యార్థులు ఇంగ్లీష్ మీడియంలో పరీక్ష రాశారు. కిందిస్థాయి నుంచి కమ్యూనికేషన్ కోసం ఇంటర్నేషనల్ లాంగ్వేజ్ ఇంగ్లీష్ ను అందుబాటు-లోకి తెచ్చాం. రేపు ఈ సబ్జెక్ట్ మీద చర్చించాలని మేం కోరాం. ఈరోజు ఉద్యోగుల సమస్యలపై చర్చించాలని మేం వాయిదా తీర్మానం ఇచ్చాం. నేను తప్పు మాట్లాడితే రికార్డుల నుంచి నా మాటలను తొలగించండి. మేం క్షమాపణ చెప్పాలనడమేంటి?, ఎందుకు మేము క్షమాపణ చెప్పాలని ప్రశ్నించారు. కొత్త విద్యావిధానాన్ని కాషాయీకరణ చేశారంటూ వైకాపా ఎమ్మెల్సీ రవీంద్రబాబు ఆరోపించారు. సిలబస్‌ను భాజపా కాషాయీకరణ చేసిందన్నారు. హిందూ మతం, హిందూ దేవుళ్లు అంటూ పలు అంశాలు పెట్టారన్నారు. రవీంద్రబాబు ఆరోపణలపై మంత్రి నారా లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# క్షేమంగా భూమ్మీదకు సునీతా విలియమ్స్

**ఫ్లోరిడా సముద్ర జలాల్లో దిగిన డ్రాగన్ క్రూ కాప్సూల్**
**వైద్య పరీక్షల కోసం తరలింపు**



**ఫ్లోరిడా,మార్చి19:** ఇన్నాళ్లుగా యావత్ ప్రపంచం ఎదుర్కొన్న ఉత్కంఠకు శుభం కార్డు పడింది. 9 నెలలుగా అంతరిక్షంలో చిక్కుకుపోయిన వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్ సురక్షితంగా భూమి మీద దిగారు. భారత కాలమానం ప్రకారం తెల్లవారు జామున 3.27 గంటల సమయంలో వారు ప్రయాణిస్తున్న డ్రాగన్ క్రూ కాప్సూల్ ఫ్లోరిడా తీరానికి సమీపం లోని సముద్రజలాల్లో పారాషూట్‌ల సాయంతో సురక్షితంగా దిగింది. సునీతా, బుచ్‌లతో పాటు మరో ఇద్దరు వ్యోమగాములు కూడా వచ్చారు తొలుత సునీతా, బుచ్‌ను నాసా సిబ్బంది జాగ్రత్తగా క్యాప్సూల్ నుంచి బయటకు తీసుకొచ్చారు. అనంతరం వారిని వైద్య పరీక్షల కోసం స్ట్రెచ్చర్లపై తరలించారు. ఐఎస్ఎస్‌లోని సూక్ష్మస్థాయి గురుత్వాకర్షణ శక్తిలో ఎక్కువ సమయం గడిపినందుకు ఇద్దరు వ్యోమగాములు బలహీనంగా మారారని నిపుణులు చెబుతున్నారు. కండరాలు క్షీణించడం, సరిగా నిలబడలేక బ్యాలెన్స్ కోల్పోవడం వంటి సమస్యలు ఉన్నాయని పేర్కొన్నారు. సునీతా విలియమ్స్ ల్యాండింగ్‌కు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారిన విషయం తెలిసిందే.

# వైకాపాకు మరో షాక్

**ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ రాజీనామా - రాజీనామా పత్రం స్పీకర్‌కు అందచేత**
**పార్టీకి కూడా రాజీనామా చేస్తానని ప్రకటన**



**అమరావతి,మార్చి19:** వైసీపీ ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ రాజీనామా ఇప్పుడు అసెంబ్లీలో హాట్‌టాపిక్‌గా మారింది. వైసీపీకి రాజీనామా చేసిన మర్రి.. శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజును కలిసి రాజీనామా పత్రాన్ని అందజేశారు. తన రాజీనామాను వెంటనే ఆమోదించాలని మండలి ఛైర్మన్‌ను కోరారు. మర్రి రాజశేఖర్ పదవీకాలం 2029 వరకూ ఉంది. వైసీపీకి రాజీనామా చేసిన ఆయన త్వరలో తెలుగుదేశం గూటికి వెళ్లనున్నట్లు- తెలుస్తోంది. అయితే.. రాజీనామాకు సిద్ధమైన రాజశేఖర్‌ను బుజ్జగించేందుకు ప్రయత్నించారు వైసీపీ నేతలు. రాజీనామాను ఉపసంహరించుకోవాలని ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ కోరారు. అయితే తాను నిర్ణయం తీసేసుకున్నట్లు తేల్చిచెప్పేశారు రాజశేఖర్. వైసీపీ సభ్యత్వానికి కూడా రాజీనామా చేస్తున్నట్లు- తెలిపారు.

# బిల్‌గేట్స్‌తో చంద్రబాబు భేటీ

**పలు కీలక అంశాలపై చర్చ**
**ఏపి అభివృద్ధికి సహకారం అందించాలని వినతి**



**న్యూఢిల్లీ,మార్చి19:** మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్‌తో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ- అయ్యారు. ఢిల్లీలో సుమారు 40 నిమిషాల పాటు వీరిద్దరు సమావేశం అయ్యారు. భేటీ అనంతరం బిల్‌గేట్స్‌తో జరిగిన చర్చలకు సంబంధించిన వివరాలను సీఎం చంద్రబాబు 'ఎక్స్' వేదికగా వెల్లడించారు.బిల్ గేట్స్‌తో అద్భుతమైన సమావేశం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వంతో గేట్స్ ఫౌండేషన్ సహకారంపై కీలక చర్చలు జరిపాం. ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం, ఉపాధి కల్పన వంటి కీలక రంగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ప్రిడిక్టివ్ అనలిటిక్స్ వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాల వినియోగంపై చర్చించాం. స్వర్ణ ఆంధ్రప్రదేశ్-2047 దార్శనికతను సాకారం చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంది. గేట్స్ ఫౌండేషన్‌తో ఈ భాగస్వామ్యం మన ప్రజలను శక్తిమంతం చేయడంతో పాటు- ఈ లక్ష్యాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషిస్తుందని నేను విశ్వసిస్తున్నానని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ పురోగతికి బిల్ గేట్స్ తన సమయం, మద్దతు ఇచ్చినందుకు చంద్రబాబు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు .దేశ రాజధాని ఢిల్లీ పర్యటనలో భాగంగా బిల్‌గేట్స్‌తో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై బిల్‌గేట్స్‌తో చంద్రబాబు చర్చించారు. ఏపీ అభివృద్ధి, సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వంతో గేట్స్ ఫౌండేషన్ సహకారంపై కీలక చర్చలు జరిపామన్నారు. ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం, ఉపాధి కల్పన వంటి కీలక రంగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లాంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాల వినియోగంపై చర్చించామంటూ చంద్రబాబు సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ సాకారానికి కట్టుబడి ఉన్నామని, స్వర్ణాంధ్ర లక్ష్యాన్ని సాధించడంలో బిల్‌గేట్స్ ఫౌండేషన్ భాగస్వామ్యం కీలకం కాబోతుందన్నారు. ఏపీ పురోగతికి బిల్ గేట్స్ తన సమయం, మద్దతు ఇచ్చినందుకు బిల్ గేట్స్‌కు సీఎం చంద్రబాబు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. 1995 నుంచి బిల్‌గేట్స్‌తో మంచి సంబంధాలున్నాయి. ఏపీ అభివృద్ధికి బిల్‌గేట్స్ సహకారం అందించడం సంతోషంగా ఉందంటూ పోస్ట్ చేశారు. ఏపీకి రావాల్సిందిగా బిల్‌గేట్స్‌ను సీఎం చంద్రబాబు కోరారు. అమరావతి, తిరుపతిలో పర్యటించాలని కోరారు.

# అశోక్ లేలాండ్ ప్లాంట్ ప్రారంభించిన లోకేశ్

**విజయవాడ,మార్చి19:** కృష్ణా జిల్లా బాపులపాడు మండలం మల్లవల్లి పారిశ్రామికవాడలో ఆశోక్ లేలాండ్ ప్లాంట్‌ను మంత్రి నారా లోకేశ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు టీ-జీ భరత్, కొల్లు రవీంద్ర, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ



వెంకట్రావు, అశోక్ లేలాండ్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. బస్‌ల మోడల్స్‌ను పరిశీలించిన మంత్రి లోకేశ్.. ఎ÷-లాంట్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ ఎ÷-లాంట్ ద్వారా తొలి విడతలో 600 మందికి, మలి విడతలో 1200 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారు. హిందూజా గ్రూప్ అనుబంధ సంస్థ అయిన అశోక్ లేలాండ్ ప్రపంచంలో బస్సుల ఉత్పత్తిలో నాలుగో స్థానంలో ఉంది.

# అమరావతికి అంతర్జాతీయ సంస్థల రుణాలు

**రైల్వే ప్రాజెక్ట్ ఖర్చు కేంద్రమే భరిస్తుంది**
**శాసనమండలిలో స్పష్టం చేసిన మంత్రి నారాయణ**



**అమరావతి,మార్చి19:** అమరావతి నిర్మాణానికి ప్రపంచ బ్యాంకు, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ 15000 కోట్లు రుణం ఇస్తున్నాయని, రాజధాని అమరావతికి కేంద్ర సాయంపై శాసనమండలిలో మంత్రి నారాయణ సమాధానం ఇచ్చారు. ఈ రుణంపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా స్పష్టత ఇచ్చారని గుర్తుచేశారు.. ఈ నిధుల్లో గ్రాంట్ ఎంత... రుణం ఎంత అనేది చర్చించి చెబుతాం అన్నారు. హడ్కో ద్వారా 11 వేల కోట్లు రుణం తీసుకుంటున్నాం. జర్మన్ బ్యాంక్ ఒక 5000 కోట్లు లోన్ ఇస్తుంది. మొత్తం 31 వేల కోట్లు అమరావతికి వివిధ రూపాల్లో వస్తున్నాయని వెల్లడించారు. అమరావతికి రైల్వే ప్రాజెక్ట్ ఖర్చు కేంద్రమే భరిస్తుందన్నారు.. ఇక, అమరావతి రైల్వే ప్రాజెక్ట్ కు అవసరమైన భూమిని ఎలా సేకరించాలనే దానిపై చర్చిస్తున్నాం. అమరావతి డిజైన్ చేసినప్పుడే స్వయం సమృద్ధి గా డిజైన్ చేశారని తెలిపారు.. ప్రస్తుతం పనులు ప్రారంభించడానికి బడ్జెట్ లో 6000 కోట్లు- కేటాయించామని మంత్రి నారాయణ తెలిపారు.. ప్రజలు టాక్స్‌ల రూపంలో చెల్లించిన డబ్బులు అమరావతికి వాడకూడదనేది సీఎం నారా చంద్రబాబు నాయుడు చాలా క్లియర్ గా చెప్పారని పేర్కొన్నారు.. రాజధాని కోసం తీసుకున్న రుణాలను అమరావతి పూర్తయిన తర్వాత అక్కడి భూములతో రీ పేమెంట్ చేస్తాం అన్నారు నారాయణ.. బ్యాంకుల ద్వారా డబ్బులు రావడానికి లేట్ అవుతుందని.. దీంతో, ఈ బడ్జెట్‌లో కేటాయించిన 6000 కోట్లతో పనులు ప్రారంభిస్తాం అని తెలిపారు..

# రైళ్లపై దాడుల్లో 7,971 కేసులు నమోదు



న్యూఢిల్లీ,మార్చి19:వందేభారత్ సహా ఇతర రైళ్లపై రాళ్ల దాడులకు సంబంధించి 2023 నుంచి ఫిబ్రవరి 2025 వరకు మొత్తం 7,971 కేసులు నమోదైనట్లు- రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. వీటికి సంబంధించి 4,549 మందిని అరెస్టు చేశామని చెప్పారు. రాళ్ల దాడుల ఘటనల వెనక ఉన్న కారణాలను తెలుసుకోవడం కోసం నిజనిర్ధరణ కమిటీ నుంచి నివేదిక కోరిందా? అని భాజపా ఎంపీ ధర్మపురి అర్వింద్ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి ఈ సమాధానం ఇచ్చారు. ఫిబ్రవరి 2025 వరకు వందేభారత్ సహా వివిధ రైళ్లపై 7,971 రాళ్ల దాడుల ఘటనలు చోటుచేసుకున్నాయి. నిబంధనల ప్రకారం ప్రతికేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నాం. ఈ ఘటనలకు పాల్పడిన వారిలో ఇప్పటివరకు 4,549 మందిని అరెస్టు చేశాం' అని రైల్వే మంత్రి వెల్లడించారు. ఈ దాడుల వల్ల దెబ్బతిన్న రైళ్ల మరమ్మతుల కోసం రూ.5.79 కోట్లు- ఖర్చు చేశామన్నారు. ఈ తరహా ఘటనలు నియంత్రించేందుకు జీఆర్పీ, జిల్లా పోలీసులు, స్థానిక అధికారులతో కలిసి ఆర్పీఎఫ్ పని చేస్తోందని రైల్వే మంత్రి పేర్కొన్నారు. రాళ్ల దాడుల వల్ల కలిగే పర్యవసానాలను తెలియజేస్తూ ట్రాకులకు సమీపంలోని నివాస ప్రాంతాల్లో అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. సంఘ వ్యతిరేక శక్తులపై చర్యలు తీసుకునేందుకు వీలుగా ఇప్పటికే మార్గదర్శకాలు జారీ చేశామన్నారు. అన్ని రాష్ట్రాల్లో రాష్ట్రస్థాయి భద్రతా కమిటీలు కూడా ఏర్పాటు-చేశామన్నారు. రవాణా రంగానికి సంబంధించి హైపర్‌లూప్ అనేది ఇప్పుడే అభివృద్ధి చెందుతోన్న సాంకేతికత అని అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు ఆయన ఈ మేరకు రాతపూర్వకంగా సమాధానం ఇచ్చారు.

# కవిత్వాల రచనల్లో సరిలేరు ఆమెకెవ్వరూ..

**తెలంగాణ సాహిత్య అవార్డులన్నీ ఆమెకే సొంతం..**
**కంఠం విప్పితే కవిత్వాల కనకవర్షం ఆమెకే సాధ్యం..**
**పీ.ఎం.ఎస్.ఎస్.ఎస్ ఫౌండర్ &ప్రెసిడెంట్ సుధారాణి కృష్ణంరాజు**






**అక్షరవిజేత,నెల్లూరు బ్యూరో :** స్త్రీ లేకపోతే జననం లేదు.. స్త్రీ లేకపోతే గమనం లేదు.. స్త్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదు.. స్త్రీ లేకపోతే అసలు సృష్టి లేదు.. అని కవిత్వాలలో వర్ణించగలమే కానీ ప్రస్తుత యదార్థ సమాజంలో మహిళలు వంటింటికే పరిమితమైన నేపథ్యంలో ఒక్కొక్కరుగా తమ స్వేచ్ఛ జీవితానికి అడుగులు వేసే విధంగా ఒక్కో మెట్టు పైకి ఎక్కుతూ వంటగది నుండి నేటి సమాజంలో తమలో ఉన్న ప్రతిభను కనబరుచుకునే దిశగా అడుగులు వేస్తున్న నేపథ్యంలో తనలోని అనర్గళంగా కవిత్వాలను చకచకా చెప్పగల.. రచించగల ప్రతిభను పదిమందికి కనపరుస్తూ సమాజంలో తనకంటూ ఒక ముద్రను వేసుకొని నేటి సమాజంలో శభాష్ కవయిత్రి అనిపించుకుంటుంది ఓ మహిళా కవయిత్రి సుధారాణి కృష్ణంరాజు. ఎందరో మహిళలకు ఆదర్శం ఆమె యొక్క ఆత్మస్థైర్యం.. మహిళలు తమలో ఉన్న నైపుణ్యాన్ని పదిమందిలో ప్రదర్శించి పురుషుల కంటే తామేమి తీసిపోము అన్న విధంగా సమానత్వంకు మించి ఒక అడుగు ముందుంజులోనే ఉంటూ పీ.ఎం.ఎస్.ఎస్.ఎస్ ఆర్గనైజేషన్ ఫౌండర్ & ప్రెసిడెంట్ గా రానిస్తూ సుధారాణి కృష్ణంరాజు సాధించిన విజయాలలో ఒక్కొక్కటిగా చెప్పుకోవాలంటే శిఖరం ఆర్ట్స్ థియేటర్స్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఉమెన్ ఆఫ్ ది ఇయర్ 2021 అవార్డు..నందమూరి తారక రామారావు శత జయంతి మహోత్సవాలలో తన స్టేజ్ ఫర్ఫామెన్స్ తో ప్రజలందరి దృష్టిని తన వైపు మళ్ళించుకొన్న సంఘటనలైతేనేమి.. ఘన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం స్మృతి వనంలో మధుర సుస్వర గీతాల స్వరగీత సంగీత కార్యక్రమం లో తన గానం కంఠంతో అందరినీ ముద్దులను చేసి మైమరిచిపోయేలా తన కవిత్వ రచనలతో వినసొంపు గానంతో కోవెల గొంతును సైతం మరిచే తీయని గానంతో ప్రజలందరి యొక్క మన్ననలను మరియు ప్రేమాభిమానాలను పొందిన కవయిత్రి, రచయిత్రి సుధారాణి కృష్ణంరాజు గురించి ఎన్ని చెప్పుకున్నా అతిశయోక్తి లేదని చెప్పుకోవచ్చు ఆమె యొక్క స్ఫూర్తి ప్రతి ఒక్క సాధారణ మహిళలలో పుంజుకుని తమలోని ప్రతిభను సమాజము లోని అందరికీ తెలిసే విధంగా మహిళలందరికీ ఒక స్ఫూర్తిదాయకంగా ఆదర్శంగా నిలుస్తుంది కవయిత్రి రచయిత్రి సుధారాణి కృష్ణంరాజు. ఆమెకు పలువురు రచయిత్రులు మరియు కవయిత్రులు ఆమెయొక్క ప్రతిభను చూసి ప్రశంసల వర్షం కురిపిస్తున్న.. ముమ్ముందు ఇటువంటి సన్మానాలు మరెన్నో దక్కాలని మహిళసంఘాలు ఆమెను మెచ్చుకుంటున్నారు.

# విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం



**అక్షర విజేత, దేవరపల్లి :** ఆంధ్రప్రదేశ్ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో రాజమండ్రి అకిరా హాస్పిటల్ వారి చే కంటి వైద్య శిబిరం దేవరపల్లి విశ్రాంత ఉద్యోగులు భవనం నందు నిర్వహించడం జరిగింది. అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి సూర్యప్రకాశరావు మాట్లాడుతూ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ విశ్రాంత ఉద్యోగులు సౌకర్యార్థం కంటి,పంటి,గుండె సంబంధమైన, డయాబెటిస్ మరియు ఆర్థోపెడిక్ వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చుచున్నది. విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు ట్రెజరీ ఆఫీసులో పరిష్కారం చేస్తున్నది. రాష్ట్రపరిధిలో ఉన్న సమస్యలు ప్రభుత్వానికి నివేదించుచున్నది. విశ్రాంత ఉద్యోగులు అందరూ యూని యన్ సేవలను వినియోగించు కోవలసినదిగా విజ్ఞప్తి చేశారు. మండల అధ్యక్షులు పప్పు వెంకట రామారావు మాట్లాడు తూ అందరూ కంటి పరీక్షలు చేయించుకుని అవసరమైతే ఆపరేషన్ ఆరోగ్యశ్రీ కార్డు పై ఉచితంగా చేయించుకోవచ్చు అన్నారు. ఈ వైద్య శిబిరానికి అకిరా ఆస్పత్రి నుంచి డాక్టర్ ఏ రమేష్ పిఆర్వో కె నారాయణ రావు టెక్నీషియన్ పి సురేష్ హాజరై వైద్య పరీక్ష లు నిర్వహిం చారు. మండల కోశాధికారి గద్దె కృష్ణారావు ఈ శిబిర నిర్వహణ కు కావలసిన అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్య క్రమంలో గౌరవ అధ్యక్షులు కేసీరాజు సీతారామయ్య, సయ్యద్ అలీ సాహెబ్, ఎలమాటి సత్యనారాయణ, ఆచంట జగన్నాథ రావు, పాల్గొన్నారు ఈ శిబిరంలో 50 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు.

# మర్రిపాడు కేజీబీవీ లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**ప్రిన్సిపాల్... సి. హెచ్ లక్ష్మి దేవి.**





**అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో :** 2025-26 విద్యా సంవత్సరానికి 6, 11వ తరగతుల్లో మండల కేంద్రం లోని మర్రిపాడు కస్తుర్భాగాంధీ విద్యాలయాల్లో (కేజీబీవీ) ప్రవేశాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సి. హెచ్. లక్ష్మి దేవి ఒక ప్రకటనలో తెలిపారు. వీటితో పాటు 7,8,9 తరగతుల్లో మిగిలిన సీట్లను భర్తీ చేస్తామన్నారు. తేది 19-03-2025 నుండి 11-04-2025 వరకు (https://apkgbv.apcfss.in)వెబ్ సైట్లో ధరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. అనాథలు,బడిబయట పిల్లలు, బడిమానేసిన వారు, పేద,ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ, దారిద్ర్య రేఖకు దిగువన జీవిస్తున్న బాలికలు ప్రవేశాలకు అర్హులని,ఈ సేవా కేంద్రాలు మరియు గ్రామ సచివాలయాల ద్వారా అప్లై చేసుకొనవచ్చని తెలిపారు ఆన్ లైన్ ధరఖాస్తు చేసుకొనుటకు విద్యార్థి యొక్క ఆధార్ కార్డు, ప్రస్తుత పాస్ పోర్ట్ సైజ్ ఫోటో మరియు తల్లిదండ్రుల యొక్క ఆధార్ కార్డ్స్ తీసుకొని వెళ్లవలెను.(అవకాశం ఉన్నవారు ఆదాయ ధృవీకరణ పత్రము మరియు కుల ధృవీకరణ పత్రములను జత పరచవలెను. బడి మాని వేసిన బడి వయస్సు ఆడపిల్లలు, అనాధ పిల్లలు, తల్లి/తండ్రి కోల్పోయిన ఆడపిల్లలు సంబంధిత ధృవీకరణ పత్రాలను కచ్చితంగాజతపరచవలెనని తెలియజేసారు. ఉన్నత విద్యార్హతలు, అనుభవం,అంకితభావం కలిగిన ఉపాధ్యాయులచే విద్యాబోధన. క్రమ శిక్షణ,ఉత్తమ ఫలితాల సాధనలో "కే .జి .బి .వి "లు ముం దంజలో ఉన్నాయని్న అన్ని ప్రభుత్య పధకాలతో పాటు ఉచితవిద్య మరియు వసతి కల్పించ బడును. 6 నుండి 12 తరగతులు వరకు ఆంగ్ల మాధ్యమంలో విద్య మరియు 8 నుండి 10 వ తరగతులకు సీబీఎస్ సీ సిలబస్లో విద్యాబోధన. ఐ ఎఫ్ పి మరియు టాబ్ ల ద్వారా విద్యాబోధన మరియు భరత్ స్కౌట్ యూనిఫాం. ్న ప్రతి రోజు యోగా తరగతులతో పాటు, ఆరోగ్య వ్యాయామ విద్య మరియు క్రీడలు మా ప్రత్యేకత.లి "కే .జి .బి .వి "లు బాలికలకు అత్యంత సురక్షిత కేంద్రాలని తమ పాఠశాల విశిష్ట త వివరించారు పూర్తి వివరములకు సీ హెచ్ .లక్ష్మీదేవి - ప్రిన్సిపాల్ ఫోన్ 9000850953 చేయగలరని ప్రకటన విడుదల చేసారు.

# ప్రజా ఆరోగ్యమే కూటమి లక్ష్యం





**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం) :** ప్రజా ఆరోగ్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని పలువురు కూటమి నాయకులు పేర్కొన్నారు. జనసేన యువనేత బొలిశెట్టి రాజేష్ జన్మదిన సందర్భంగా పట్టణంలోని వీకర్స్ కాలనీ, సవిత్రిపేట, మండలంలోని కడియద్ద గ్రామాలలో జనసేన నాయకుడు నీలపాల దినేష్ బుధవారం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. పట్టణంలో చైతన్య ఎమర్జెన్సీ హాస్పటల్ వారి సహకారంతోను, మండలంలో ఆకాశం హాస్పిటల్ వారి సహకారంతోనో వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు అధిక సంఖ్యలో పాల్గొన్న ప్రజలకు పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. జన్మదిన సందర్భంగా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజారోగ్య పరిరక్షణకు కృషి చేస్తున్న రాజేష్ కు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. కడియద్దలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో ఆకాశం హాస్పిటల్స్ డైరెక్టర్ హిమా శంకర్ మాట్లాడుతూ తాడేపల్లిగూడెంలో ఎన్ని హాస్పిటల్స్ ఉన్నప్పటికీ గుండెకు సంబంధించిన సరైన ఆస్పటల్ లేదని అందుకే పట్టణంలో ఆకాశం హాస్పిటల్ ను ఏర్పాటు చేశామని, దీనిలో ఆధునిక సౌకర్యాలతో రోగులకు అవసరమైన అన్ని పరీక్షలను చేయడం జరుగుతుందని, నిపుణులైన వైద్యులతో వైద్య సేవలు అందజేస్తున్నామని చెప్పారు. ఈ హాస్పిటల్ లో ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ కూడా ఉందని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# ఘనంగా జన్మదిన వేడుకలు









**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం):** జనసేన యువనేత, తాడేపల్లిగూడెం శాసన సభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ తనయుడు రాజేష్ జన్మదిన వేడుకలను బుధవారం పార్టీ కార్యకర్తలు అభిమానులు ఘనంగా నిర్వహించారు. తొలుత గ్రామ దేవత అయిన బలుసులమ్మ తల్లి ఆలయానికి వెళ్లి రాజేష్ ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందజేయగా ఆలయ ఈవో అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించి సత్కరించారు. అనంతరం ఆయన స్వగృహంలో అభిమానులు కార్యకర్తల ఆనందోత్సాహాల మధ్య కేక్ కట్ చేశారు. అనంతరం పిల్లలకు పలకల పుస్తకాలు, వృద్ధులకు మహిళలకు వస్త్ర దానం చేశారు. రాజేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో జనసేన పట్టణ అధ్యక్షులు వర్తనపల్లి కాశి, గూడెం మండల అధ్యక్షులు అడపా ప్రసాద్, పెంటపాడు మండల అధ్యక్షులు పుల్ల బాబి, అడబాల నారాయణమూర్తి, నూకల బుల్లయ్య, వీర్ల కృష్ణ, బిజెపి జిల్లా మీడియా కన్వీనర్ నరిసే సోమేశ్వరరావు, కడప జమున, కొళ్ళి రమావతి, ముఖేష్, చాపల రమేష్, దినేష్ పలువురు జనసైనికులు వీర మహిళలు ఉన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ



**అక్షర విజేత, దేవరపల్లి :** గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి గ్రామంలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఎన్డీఏ కూటమి నాయకులు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. దేవరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, భాష్యం ఇంగ్లీష్ మీడియం స్కూల్, శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు పంపిణీ చేశారు. నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్ రాజు ఆదేశాలు మేరకు విద్యార్థులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేస్తామని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు , టిడిపి నాయకులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# నడుస్తూ నడుస్తూ కుప్పకూలి మృతి చెందిన వ్యక్తి



**అక్షర విజేత గోపాలపట్నం:** చావు ఎవరికి ఎ రూపంలొ వస్తుందొ ఎవరికీ తెలియదు,డాన్స్ చేస్తూ ఒకరూ, మాట్లాడుతూ ఒకరూ,ఇలా ఎంతొమంది చనిపోవటం నట్టింట వైరల్ అవడం మనం చూస్తున్నాం, ఇటువంటి సంఘటనె విశాఖ పశ్చిమ నియోజకవర్గం పరిది శ్రీ రామ్ నగర్ అండర్ పాస్ వే దగ్గర చోటు చేసుకుంది,ఓ వ్యక్తి నార్త్ సింహాచలం రహదారి అండర్ పాస్ వె వద్ద నడిచి వెలుతూ కుప్పకూలి మృతి చెందాడు,స్థానికులు శ్రీరామ్ నగర్ వాస్తవ్యుడు యెన్నేటి గోవింద్(62) గా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం తెలపడంతొ మృతుడి కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం ఇచ్చారు,దీంతొ స్తానిక పోలీస్ స్టేషన్ ఎస్ ఐ అప్పలనాయుడు సంఘటనాస్థలానికి చేరుకుని పరిసర ప్రాంతంలో సి.సి.పుటెజిని పరిశీలించి మృతుడు నడుస్తూ నడుస్తూ పడిపోవటంతొ తలకు బలమైన గాయం తగలంటంతొ మృతి చెందినట్లుగా అనుమానం వ్యక్తం చేశారు,మృతదేహాన్ని కేజీహెచ్ మార్చురీకి తరలించారు, పోస్టుమార్టం లొ మృతి కి గల కారణాలు తెలియాల్సి ఉంది.

# ముఖ్యమంత్రి ఆదేశంతో సదరం క్యాంపు



**అక్షర విజేత కుప్పం :** చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలోని కుప్పం ప్రభుత్వాసు పత్రిలో ఈనెల 21,22వ తేదీల్లో ప్రత్యేక సదరం క్యాంపు నిర్వహిస్తున్నట్లు బుధ వారం ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడు తూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ సదరం క్యాంపును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని కుప్పం నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాల న్నారు. అదేవిధంగా ఈనెల 21న కుప్పం నియోజకవర్గంలోని గుడిపల్లి మండలం, శాంతిపురం మండలం, రామకుప్పం మండలాల్లో సదరం క్యాంప్ నిర్వహిస్తామన్నారు. ఈనెల 22న కుప్పం అర్బన్ రూరల్ మండలాలకు సదరం క్యాంపు ఉంటుందన్నారు.

## ప్లాస్టిక్ నిషేధం సామాజిక బాధ్యత.. నీటి పారుదల శాఖ డివిజనల్ ఇంజనీర్...




**అక్షరవిజేత,భీమవరం :** ప్లాస్టిక్ సామాగ్రితో కాలువలు నిండిపోతున్నాయని,కాలువలో వ్యర్థ పదార్థాలను వేయకూ డదని నీటి పారుదల శాఖ డివిజనల్ ఇంజనీర్ పి సత్య నారాయణ మూర్తి అన్నారు. బుధవారం భీమవరం పుర పాలక సంఘం, శ్రీవిజ్ఞానవేదిక, నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిషేధంపై జెపి రోడ్డులో అవగాహన ర్యాలీ నిర్వహించారు. సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించుకోవాలని,గుడ్డ,చేతి సంచులను ఉపయోగించాలని సూచించారు.మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెండు నెలలుగా ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు.నిషేద కమిటీ సభ్యులు చెరుకువాడ రంగసాయి,కంతేటి వెంకట రాజు మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధ అవగాహన కార్యక్రమలను మహెూద్యమంగా నిర్వహిస్తున్నామని, దాతల సహకారంతో ప్రతి ఒక్కరికీ గుడ్డ సంచులను అందిస్తున్నామని, ప్రజల్లో మార్పు వస్తుందని అన్నారు.అనంతరం అభిరుచి కాలువగట్టు నుంచి డిఎన్నార్ కళాశాల వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో వార్డు సెక్రటరీ,ఇరిగేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంతరిక్ష యాత్ర పూర్తి చేసుకున్న సునీత బృందంకు అభినందనలు...



**అక్షరవిజేత,భీమవరం :** సుదీర్ఘ అంతరిక్ష యాత్ర పూర్తి చేసుకుని సురక్షితంగా భూమి మీదకు చేరిన సునీత విలియమ్స్ కు భీమవరంలో అభినందలు తెలిపారు. శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో డిఎన్నార్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన అభినందన సభలో కళాశాల వైస్ ప్రెసిడెంట్ గోకరాజు పాండు రంగరాజు మాట్లాడారు. సునీత విలియమ్స్ నేడు భూమిపైకి సురక్షితంగా తిరిగి రావటం శుభపరిణామని, సునీతకు ఇది మూడో అంతరిక్షయాత్ర అని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అంజన్ కుమార్ మాట్లాడుతూ శాస్త్రీయ పరిశోధనలపై సునీతకు ఉన్న ఆసక్తి, పట్టుదల, క్లిష్ట పరిస్థితుల్లో ప్రాణాలను సైతం పణంగా పెట్టేందుకు వెనకాడని ఆమె ధైర్య సాహసాలు ప్రశంసనీయమని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ మానవాళి నిరంతర ప్రగతికి ఇలాంటి ప్రయాణాలు కీలకమని,సునీతకు అభినందలు తెలిపారు.

## చిన్నారులకు ఫిజియోథెరపీ కార్యక్రమం..



**అక్షర విజేత కోటనందూరు:** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం నాన్ భవిత కేంద్రం కోటనందూరు నందు ఫిజియోథెరపీ అవసరం గల పిల్లలకు ఫిజియోథెరపీ క్యాంప్ బుధవారం నిర్వహించడం జరిగింది. వారి అవసరాలకు అనుగుణంగా పలు రకాల వ్యాయామాలు చేయించారు సమగ్ర శిక్ష ద్వారా అమలవుతున్న ఫిజియోథెరపీ సర్వీసులను పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు డాక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపీ డాక్టర్ టి ఎన్ ఎస్ సోమేశ్వరరావు , ఐ.ఈ.ఆర్.పి. లు ఎమ్. నాగ గోవింద్, ఆర్.నారాయణ రావు, ఆయా,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మంత్రాలయం టిడిపి పార్టీ ఇంచార్జ్ ఆదేశాల మేరకు సత్యనారాయణ స్వామి శాంతి హెూమంలో పాల్గొన్న ఎన్.రామకృష్ణ రెడ్డి





**అక్షర విజేత మంత్రాలయం (పెద్దకడబూరు):** పెద్దకడబూరు మండలంలో హెచ్.మురిణి గ్రామంలో బుధవారం సత్యనారాయణ స్వామి శాంతి హెూమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రాలయం తెలుగుదేశంపార్టీ యువనాయకులు ఎన్.రామకృష్ణ రెడ్డి. అనంతరంవారు మంత్రాలయం ప్రజలపై ఆ సత్యనారాయణస్వామి ఆశీస్సులు ఉండాలని, మంత్రాలయంలో అన్నివిధాలా అభివృద్ధి చేసేందుకు అయన ఆశీస్సులు ఉండాలని మరియు ప్రజలు సుఖసం తోషాలతో జీవించాలని స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పూజారులు శివన్న,మధు,జయన్న, సొంటన్న,ఈడిగసత్యన్న, కురువ రామలింగ, కంపాడు మునెప్ప, వీరేష్, రామకృష్ణ,నరసింహులు, రామ్మూర్తి, బోయ చెన్నకేశవ, నర్సయ్య మరియు టిడిపినాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రీ సర్వే గ్రౌండ్ ట్రూతింగ్ పూర్తి అయిన గ్రామాలలోని రైతులకు 9(2) నోటీసులను అందచేయాలి...

### జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత శాఖల అధికారుల కు ఆదేశాలు జారి...





**అక్షరవిజేత,భీమవరం:** బుధవారం జిల్లా కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో రీ సర్వే, ఆర్ ఓ ఆర్, ఇనాం ఎస్టేట్, ల్యాండ్ గ్రౌండింగ్, వెబ్ ల్యాండ్ ఇష్యూ, తదితర అంశాల పురోగతిపై జిల్లాలోని రెవెన్యూ డివిజన్ అధికారులు, తహసిల్దారులు, మండల సర్వేలుతో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా లోని రీ సర్వే గ్రౌండ్ ట్రూతింగ్ పూర్తయిన 13 గ్రామాలలో రైతులకు 9-(2) నోటీసులను అందజేయాలని సంబంధిత శాఖ అధికారులును ఆదేశించారు. ఏ ఒక్క రైతుకు తన భూమికి సంబంధించి నోటీసులు అందలేదని ఫిర్యాదులు రాకూడదని అన్నారు.ఇంకా గ్రౌండ్ ట్రూతింగ్ పనులు జరుగుచున్న ఏడు గ్రామాలలోనూ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. గ్రామ సర్వేలు మరియు విఆర్వోలు గ్రామపంచాయతీలో పి4 సర్వే మార్చి 18 నాటికల్లా ముగిసినందున ఇంకను పూర్తికానివి త్వరితగతిన గ్రామపంచాయతీల సిబ్బందిని సమన్వయం చేసుకుని రీ సర్వే పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. రీ సర్వే గ్రామ సభలు, రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులు పరిష్కారం పై ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. ఇంకా పరిష్కారం కానీ 188 దరఖాస్తులను రెండు రోజుల్లో పరిష్కారం చేయాలని అధికారులు ఆదేశించారు.జీవో నెంబర్ 30, ది.29.1.2025 ప్రకారం 2019కి ముందు అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల నివాసగృహములు ఆక్రమణలను క్రమబద్ధీకరించాలని సంబంధిత అధికారులు ను ఆదేశించారు. ఆర్ ఓ ఆర్, పిఓటి కేసులకు సంబంధించి ఇబ్బందులను తహాసిల్దారులు, డిప్యూటీ తహాసిల్దార్లు డేటా ను ఆన్లైన్ చేయాలని అన్నారు. ఇళ్ల స్థలాలు పున పరిశీలనలో ఎంతమంది అర్హులు, అనర్హులను గుర్తించారో పూర్తిస్థాయి సమాచారమును రెండు రోజుల్లో అందజే యాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. ఈ సమావేశం లో డిఆర్ఓ మొగిలి వెంకటే శ్వర్లు, జిల్లా సర్వే అధికారి కె.జాషువా, కలెక్టరేట్ ల్యాండ్ సూపర్డెంట్ సి హెచ్ రవికుమార్, డిటిలు ఎం.సన్యాసిరావు, జీవన రాణి, ఇడిఎమ్ ఎం.కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## వెనుకబడిన తరగతుల వర్గాల నుండి స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తులను స్వీకరిస్తున్నాం...

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి...



**అక్షరవిజేత,భీమవరం:** వెనుకబడిన తరగతులకు చెందిన బిసి-ఎ, బిసి-బి, బిసి- డి, బిసి-ఇ మరియు ఈడబ్ల్యూఎస్ వర్గాల వారికి స్వయం ఉపాధి పథకాలు, జనరిక్ ఫార్మసీలు, ఎంఎస్ఎంఈ యూనిట్లు ఏర్పాటుకు సబ్సిడీతో కూడిన రుణాలను మంజూరు చేయనున్నట్లు తెలిపారు. దారిద్ర్యరేఖకు దిగువనున్న అర్హులైన లబ్ధిదారులు https://apobmms.apcfss.in ద్వారా ఆన్లైన్లో మార్చి 22వ తేదీ లోపుగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. బిసి-ఎ, బిసి-బి, బిసి-డి, బిసి-ఇ & ఇడబ్ల్యూఎస్ వర్గాలు ఆర్యవైశ్య, రెడ్డి, కమ్మ, బ్రామ్మిన్, ఇడబ్ల్యూఎస్ వర్గాల వారికి కూడా స్వయం ఉపాధి, జనరిక్ ఫార్మశీల కొరకు బి-ఫార్మశీల లేక డి-ఫార్మశీ చదువుకున్న నిరుద్యోగ యువతీయువకులకు, స్వయం ఉపాధి పథకాలను మేదర, కుమ్మరి శాలివాహన వారికి వృత్తి పరముగా బుట్టల అల్లకము, కుండల తయారీ చేసుకుంటున్న వారి నిమిత్తము పథకముల క్రింద నిర్దేశించిన లక్ష్యముల మేరకు బ్యాంకులోను మరియు ప్రభుత్వ సబ్సిడీతో ఆర్థిక సహాయము మంజూరు చేయుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుం దన్నారు.స్వయం ఉపాధి పథకము నందు ఆర్థిక సహాయము చేయుటకు 3 స్లాబులుగా విభజించడం యూనిట్ కాస్ట్ రూ.2.00 లక్షలు వరకు ఉన్న యూనిట్లకు 50% శాతము సబ్సిడీ లేదా రూ.75,000/- లు మించకుండా మరియు మిగిలిన సొమ్ము బ్యాంకు వారి ఋణముగాఆర్థికసహాయము అందించబడును. యూనిట్ విలువ రూ.2.00 లక్షలు నుండి రు.3.00 లక్షలు వరకు ఉన్న యూనిట్లకు 50% శాతము సబ్సిడీ లేదా రు.1,25,000/-లు మించకుండా మరియు మిగిలిన సొమ్ము బ్యాంకు వారి ఋణముగా ఆర్థిక సహాయ ము అందించబడును.యూనిట్ కాస్టు రు.3.00 లక్షలు నుండి రూ.5.00 లక్షలు వరకు ఉన్న యూనిట్లకు 50% శాతము సబ్సిడీ లేదా రూ.2,00,000/- లు మించకుండా మరియు మిగిలిన సొమ్ము బ్యాంకు వారి ఋణముగా ఆర్థిక సహాయము అందించబడును. జనరిక్ ఫార్మశిలు మంజూరుకు యూనిట్ కాస్టు రు.8.00 లక్షలుకు గాను సబ్సిడీ రు.4.00 లక్షలు మరియు మిగిలిన సొమ్ము బ్యాంకు వారి ఋణముగా ఆర్థిక సహాయము అందించబడునని తెలియజేయ డమైనది.వెనుకబడిన తరగతులకు చెందిన మేదర, కుమ్మరి శాలివాహన కులస్తులు 3 నుండి 5 గురు సభ్యులు గ్రూపుగా ఏర్పడి వృత్తిపరముగా బుట్టల అల్లకము, కుండల తయారీకి యూనిట్కాస్టు రు.3.00 లక్షలుకు గాను సబ్సిడీ రు.1.50 లక్షలు, మిగిలిన సొమ్ము బ్యాంకు వారి ఋణ ముగా ఆర్థిక సహాయము అందించడం జరుగుతుం దన్నారు.లబ్ధిదారులు 21 సం.లు నుండి 60 సం.లు మధ్య వయస్సు కలిగి వారు రైస్ కార్డు, కమ్యూనిటీ సర్టిఫికెట్, జనరిక్ ఫార్మసీ కొరకు బి ఫార్మసీ లేక డి ఫార్మసీ సర్టిఫికెట్ కలిగినవారు అర్హులని తెలిపారు. అర్హత కలిగిన లబ్దిదారులు నేరుగా వారి రైస్ కార్డు, ఆధార్ కార్డు, పాస్పోర్టు సైజు ఫొటో, మెబైల్ ఫోను,మీ-సేవా లేక గ్రామ సచివాలయము ద్వారా తీసుకోబడిన కుల ధృవపత్ర ము, విద్యార్హతలు, పథకము మంజూరుకు కావలసిన అనుభవం వగైరా సర్టిఫికెట్లతో దగ్గరలో ఉన్న నెట్ సెంటరు లేక మీ సేవా లేక గ్రామ సచివాలయములో ఆన్లై న్ ద్వారా దరఖాస్తు చేసుకో వాలని తెలిపారు.కాపు సామాజిక వర్గములోనికాపు, తెలగ బలిజ, ఒంటరి సామాజిక వర్గముల వారికి స్వయం ఉపాధి మరియు గ్రూపుగా ఎంఎస్ఎంఈ పథకముల క్రింద ఆర్థిక సహాయము చేయడం జరుగుతుందని, స్వయం ఉపాధి పథకము నందు ఆర్థిక సహాయము చేయుటకు సబ్సిడీని మూడు స్లాబులుగా విభజించడం జరిగిందన్నారు. యూనిట్ కాస్టు రూ.2.00 లక్షలు వరకు ఉన్న యూనిట్లకు 50% శాతము సబ్సిడి లేదా రూ.1,00,000/- లు మించకుండా మరియు మిగిలిన సొమ్ము బ్యాంకు వారి ఋణముగాఆర్థికసహాయము అందించబడును.ఏ యూనిట్ కాస్టు రూ.2.00 లక్షలు నుండి రూ.3.00 లక్షలు వరకు ఉన్న యూనిట్లకు 50% శాతము సబ్సిడీ లేదా రూ.1.50,000/-లు మించకుండా మరియు మిగిలిన సొమ్ము బ్యాంకు వాలె ఋణముగా ఆర్థిక సహాయము అందించ బడును.ఏయూనిట్ కాస్టు రూ.3.00 లక్షలు నుండి రూ.5.00 లక్షలు వరకు ఉన్న యూనిట్లకు 50% శాతము సబ్సిడీ లేదా రూ.2.50,000/-లు మించకుండా మరియు మిగిలిన సొమ్ము బ్యాండు వారి ఋణము గా ఆర్థిక సహాయము అందించబడును. ఏఎంఎస్ఎం ఈ (సూక్ష్మ, మధ్య ఎంటర్ప్రైజెస్) యూనిట్ల ఏర్పాటుకు మొత్తం రూ.25 లక్షలకు గాను రూ.10 బ్యాంకు లోను,రూ.10 లక్షలు సబ్సిడీ, లబ్దిదారుని కంట్రిబ్యూషన్ రు.5 లక్షలుగా ఉంటుంద న్నారు.స్వయం ఉపాధి పథకము నందు ఆర్థిక సహాయము చేయుటకు లబ్దిదారులు 21 సం.లు నుండి 50 సం.లు మధ్య వయస్సు వారై ఉండాలన్నారు.రైస్ కార్డు,కమ్యూనిటీ సర్టిఫికెట్ తప్పనిసరిగా ఉండాలి.ఎం.ఎస్.ఎం.ఇ పథకం నందు ఆర్థికసహాయం చేయుటకు గ్రూపుగా 3నుండి 5 మంది లబ్దిదారులు ఉండాలని, లబ్ధిదారుల వార్షికఆదాయము రు.8.00 లక్షలులోపుఉండాలన్నారు.

## పదవ తరగతి విద్యార్థుల జీవితాలతో అధికారులు ఆటలాడటం తగదు ఆర్ యు ఎస్ ఎఫ్ డిమాండ్

### పదవ తరగతి తెలుగు పరీక్ష పేపర్ ను ఆలస్యంగా ఇచ్చినటువంటి చీఫ్ స్కాడ్ మరియు ఇన్విజిలేటర్ల ను సస్పెండ్ చేయాలి




**అక్షర విజేత ఎమ్మిగనూరు :** రాష్ట్ర వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షల మొదలైన వేళ ఎమ్మిగనూరు పట్టణంలో ఉన్నటువంటి ప్రభుత్వ బాలురు జూనియర్ కళాశాలలో పదవ తరగతి పరీక్షలు17 -3-2025 తేదీ తెలుగు పరీక్ష పదవ తరగతి విద్యార్థులు రాయడం విద్యార్థులు పరీక్షకు సరైన సమయానికి వచ్చిన ఆ పరీక్షలకు బాధ్యత తీసుకున్నటువంటి వారు పరీక్షలు 9:30 నిమిషాలకు ఇవ్వాల్సినటువంటి తెలుగు పేపర్ 10 గంటలకు అంటే 30 నిముషాలు ఆలస్యంగా ఇవ్వడం జరిగింది ఇలా ఇవ్వడం వలన విద్యార్థులు చాలా ఇబ్బందులు పడడం టెన్షన్ గురికావడం జరిగింది వారు సంవత్సరం మొత్తం రోజులు చదివితే ఈ మూడు గంటలు మాత్రమే ఎగ్జామ్ రాయడం జరుగుతుంది ఈ మూడు గంటల్లో పరీక్షల అధికారుల నిర్లక్ష్యం వలన విద్యార్థులకు సమయం సరిపోక టెన్షన్ పడిపోవడం జరిగిందని ఈ విధంగా పరీక్షల చీఫ్ ఇన్విజిలేటర్స్ అధికారలు నిర్లక్ష్యం చేయడం వల్ల విద్యార్థులు తమ పరీక్షలో మానసిక ఒత్తిడి టెన్షన్ పడడం జరిగిందని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పదవ తరగతి పరీక్ష లు నిర్వహిస్తూ ఉంటే ఎమ్మిగనూర్ ప్రభుత్వ బాలురు కళాశాలలో ఉన్నటువంటి పరీక్షల విభాగం అధికారులు మాత్రం విద్యార్థులకు తీరని అన్యాయం చేస్తుందని అదేవిధంగా విద్యార్థి సంఘ నాయకులైన మేము హిందీ పరీక్ష రోజున విద్యార్థులను అడిగి తెలుసుకోగా విద్యార్థులు తెలుగు రోజున పేపర్ 30 నిముషాలు ఆలస్యగా ఇవ్వడం వలన మేము చాలా ఇబ్బందులు పడడం జరిగిందాని ఎక్కువ సమయంఇవ్వలేదు అని విద్యార్థులు అన్నా రు ఇలాంటివి పునరావృతం కాకుండా విద్యాశాఖ అధికారులు పరీక్షల చీఫ్ సూపర్డెంట్ మరియు ఇన్విజిలేటర్ల పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని పి ఎస్ ఎస్ యు జిల్లా కార్యదర్శి సురేష్ ఆర్‌యుఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రఘునాథ్‌లు డిమాండ్ చేశారు.

## శ్రీ మఠంలో తీర్థ మధ్యారాధన సందర్భంగా, సుబుదేంద్ర తీర్థ స్వామీజీ ఘనంగా రథోత్సవం ప్రారంభం






**అక్షర విజేత మంత్రాలయం:** మంత్రాలయంలోని శ్రీ మఠంలో అనేక మతపరమైన మరియు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. శ్రీ సుయతీంద్ర తీర్థ స్వామీజీ దివ్య సన్నిధిలో శ్రీ సుయతీంద్ర తీర్థ బృందావనానికి విశేష పంచామృత అభిషేకంతో రోజు ప్రారంభమైంది. దీని తరువాత, శ్రీ సుయతీంద్ర తీర్థ స్వామీజీ రథోత్సవాన్ని ఘనంగా ప్రారంభించారు. మత్తూరు మఠానికి చెందిన శ్రీ భోదానంద సరస్వతి స్వామీజీ కూడా తన ఉనికితో ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ పవిత్ర కార్యక్రమాన్ని వీక్షించడానికి భక్తులు పెద్ద సంఖ్యలో గుమిగూడి దైవ ఆశీస్సులు పొందారు.

# కట్టడి కాని కర్ణాటక మద్యం బుడ్డీలు అధికారులు నిర్లక్ష్యం అంటున్న కోనేరు నాగేంద్రప్రసాద్



**అక్షర విజేత ఎమ్మిగనూరు :**ఎమ్మిగనూరు పట్టణంలో కర్ణాటక మద్యం బుడ్డీలు. విచ్చలవిడిగా అమ్మకం జరుగుతున్నాయి. నూతన ప్రభుత్వం 100 రూపాయలకు క్వార్టర్ బాటిల్ తెచ్చినా కర్ణాటక బుడ్డిల జోరు తగ్గడం లేదు. ఎమ్మిగనూరు పట్టణంలో 100 రూపాయల మద్యం బాటిళ్లు ముందస్తుగానే పల్లెల్లో ఉన్న బెల్టు షాపులకు సరఫరా అవుతున్నాయని పట్టణంలో 100 రూపాయల మద్యం దొరకడం లేదని తెలుస్తోంది. దీంతో కర్ణాటక బుడ్డీలు అమ్మకం జరుగుతోంది. ఇంతే కాకుండా 100 మద్యం కన్నా కర్ణాటక బుడ్డీల సరుకు బాగుంటుందని మద్యం వినియోగదారులు చెబుతున్నారు. పెళ్లిళ్ల దేవరల సందర్భాలలో బహిరంగంగానే పంచిపెడుతున్నారు. కర్ణాటక బుడ్డీల వ్యాపారం ఒక 100 మంది తో మాఫియాగా ఎదిగింది. రాత్రి ఒంటిగంట నుండి మూడు గంటల మధ్యలో కర్ణాటక బుడ్డీ లు కలగట్ల రోడ్డు లోని లేదర్ సొసైటి గోడౌన్ల వెనుకకు ఆటో, బొలెరో లో చేరుకుంటాయి. అక్కడి నుండి అమ్మకందార్లు మోటార్ సైకిళ్ళ పై తీసుకు వెళుతున్నారు. ఇదంతా పోలీసులకు తెలియందేమికాదు. ఈ బుడ్డీ లలో డూప్లికేట్ బుడ్డీలు కూడా వస్తున్నాయి. ఇందిరానగర్ వెంకటేశ్వర స్వామి గుడి వద్ద, సోమేశ్వర టాకీస్ పెద్ద బావి, సొగనూరు రోడ్డు, గూడూరు బైపాస్, సోమప్ప నగర్, వెంకటాపురం, లక్ష్మి పేట ప్రాంతాలలో విచ్చలవిడిగా రాత్రంతా మద్యం లభిస్తుంది. శివ సర్కిల్, పెద్దబావి సోగనూరు రోడ్డు ప్రాంతాలలో బహిరంగంగా మద్యం సేవిస్తూవున్నా పోలీసులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. కర్ణాటక నుండి వస్తున్న మద్యం బుడ్డీలు డూప్లికేట్ వస్తున్నాయని వాటితో ప్రజలకు ప్రమాదం జరగవచ్చు. జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు తక్షణం ఈ విషయంపై దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అక్రమ మద్యం వ్యాపారంపై నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్న పోలీస్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి. కోనేరు నాగేంద్ర ప్రసాద్

# మంచినీటి సమస్య పరిష్కరించాలి సిపిఎం పార్టీ డిమాండ్

### ఆర్డబ్ల్యూఎస్ అధికారుల నిర్లక్ష్యం తాగునీటి ఎద్దడి తీవ్రంగా మారింది




**అక్షర విజేత మంత్రాలయం:**మంత్రాలయం మండలంలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.డి అంజిబాబు పెద్దకడబూరు సిపిఎం పార్టీ ప్రాంతీయ కమిటీ కార్యదర్శి తిక్కన్న డిమాండ్ చేశారు మంత్రాలయం మండలంలోని మాధవరం చెట్నిపల్లి మంత్రాలయం గ్రామాలలో ప్రజా చైతన్య యాత్ర నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పక్కనే తుంగభద్ర నది ప్రవహిస్తున్నప్పటికీ మాధవరం గ్రామంలో ప్రజలు మంచినీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలియజేశారు మండలంలోని కల్లుదేవ కుంట. చిలకలడోన. గ్రామంలో మంచినీటి సమస్య కోసం మహిళలు రోడ్డు ఎక్కిన పరిస్థితి ఉందని తెలిపారు అలాగే మాధవరం గ్రామంలో దళిత కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని తెలిపారు సిమెంటు రోడ్లు వేసినప్పటికీ కాలువలు మురుగునీరు అలాగే నిలబడి వ్యాధులు ప్రబలడానికి కారణం అవుతున్నాయని తెలిపారు అలాగే మాధవరం లో ఇండ్ల స్థలాల సమస్య తీవ్రంగా ఉందని రెండు సెంట్లు స్థలం ఇస్తానని ప్రభుత్వం ప్రకటించిందని ఇంటి స్థలాలు లేని వారికి ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు కరెంటు చార్జీలు పెరగడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పెంచిన కరెంటు చార్జీలు తగ్గించాలని కోరారు అధికారంలోకి రాక ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు మహిళలకు నెలకు 1500 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయాలని విద్యార్థులకు తల్లికి వందనం పేరుతో ఇస్తామన్న డబ్బులు వెంటనే చెల్లించాలని కోరారు ఇండ్ల స్థలాల సమస్య పరిష్కరించాలని మంచినీటి సమస్య పరిష్కరించాలని ప్రజా సమస్యల పరిష్కారం కొరకు సోమవారం 24వ తేదీన మండల కార్యాలయం దగ్గర ధర్నా కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మంత్రాలయం మండలం సిపిఎం పార్టీ కార్యదర్శి హెచ్ జయరాజు మండల నాయకులు మారెప్ప సురేషు ఇజ్రాయిల్ శ్రీనివాసులు ప్రాణేష్ లక్ష్మన్న ఆంధ్రయ అంజి తదితరులు పాల్గొన్నారు

# కబ్జాదారుని అక్రమనిర్మాణాన్ని కూకటివేళ్లతో పెకలించిన టౌన్ ప్లానింగ్ రెవెన్యూ అధికారులు



**అక్షర విజేత పెందుర్తి::**కబ్జాదారుల అలాగె వాల్లను ప్రోత్సహిస్తున్న వ్యక్తుల గుండెల్లో రైల్లు పెరిగెట్టె విధంగా ప్రభుత్వ స్థలాన్ని కబ్జాచేసి అక్రమంగా నిర్మించిన నిర్మాణాన్ని రెవెన్యూ మరియు టౌన్ ప్లానింగ్ అధికారులు జెసీబీతో పెకలించి మొత్తం నిర్మాణాన్ని భూమట్టం చేసెసారు,గతనెలలొ సర్వె నెంబర్ 75 వేపగుంట దరి అప్పలనరసయ్య కాలనీలో ఇదె అక్రమ నిర్మాణాన్ని అధికారులు తొలగిస్తుండగా తమ విధులలొ భాగంగా ఫొటోలు, వీడియోలు తీస్తున్న విలేకరుల పై అలాగె నిర్మాణాన్ని తొలగిస్తున్న జివిఎంసి సిబ్బంది పైన కబ్జాదారుడు దాడులు చేసిన విషయం పాఠకులకు విధితమె,ఈ నేపథ్యంలో స్తానిక జర్నలిస్టు సంఘాల పిర్యాదు మేరకు కెసు నమోదు చేసి విచారణ చేస్తున్న సమయంలో మరలా కబ్జాదారుడు యథాలాపంగా భయం లేకుండా నిర్మాణం చేపట్టాడు,ఈ విషయం తెలిసిన స్తానిక ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ప్రభుత్వ భూములను కబ్జా చెసిన వ్యక్తులను ఎట్టిపరిస్థితుల్లోనూ విడిచి పెట్టవద్దని టౌన్ ప్లానింగ్, రెవెన్యూ అధికారులకు సూచించడంతొ అధికారులు మొత్తం నిర్మాణాన్ని నేలమట్టం చేయడంతొ స్థానికులు, ప్రజా సంఘాలు, జర్నలిస్టు సంఘాలు హర్షం వ్యక్తం చేసాయి, కూటమి ప్రభుత్వం ఇలాంటి బూకబ్జాదారులను ప్రోత్సహించదని, కబ్జ దారుడు ఎంతటివాడైనా విడిచిపెట్టెది లేదని తగినవిధంగా చర్య లు తీసుకుంటామని ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు అన్నారు.

# యాకోబు పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి - రామ్మోహన్ డిమాండ్



**అక్షర విజేత / బుట్టాయిగూడెం:**ఆదివాసి గిరిజనుడు మడకం యాకోబు పై దాడి చేసి గాయపరిచిన అటవీ శాఖ అధికారులను కఠినంగా శిక్షించాలని పి డి ఎస్ యు మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సరియం రామ్మోహన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుట్టాయిగూడెం మండలం గుల్లపూడి గ్రామానికి చెందిన మడకం యాకోబు పై అటవీశాఖ అధికారులు దాడి చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. అటవీ శాఖ అధికారులైన వెంకటసుబ్బయ్య , శివరామకృష్ణ మరియు పోసి బాబు లపై ఎస్సీ , ఎస్టీ అట్రాసిటీ కేసు మరియు హత్యాయత్నం కేసు నమోదు చేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని,దోషులకు త్వరగా శిక్షపడేటట్లు చేయాలని అన్నారు. యాకోబును ఆఫీసుకు రమ్మని చెప్పి , గదిలో నిర్బంధించి తీవ్రంగా కొట్టడాన్ని రామ్మోహన్ ఖండించారు. ఇటువంటి చర్యలు హేయమైనవని ఆయన తెలిపారు. ఈ సంఘటనకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని యాకోబు భార్య పోలీసులకు ఫిర్యాదు చేయగా ఇప్పటి వరకు చర్యలు తీసుకోకుండా పోలీసులు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. సంబంధిత అటవీశాఖ అధికారులపై చర్యలు తీసుకుని యాకోబు కుటుంబానికి న్యాయం చేయాల్సిన ఉండగా ఇందుకు విరుద్ధంగా కొందరు రాజీ ప్రయత్నాలు చేయడం సిగ్గుచేటని రామ్మోహన్ ధ్వజమెత్తారు. రాజకీయ పెద్దలు మరియు అధికార పార్టీ అండదండలు చూసుకొని కేసును విచారణకు రాకుండా అడ్డుకుంటున్నారని, కేసును నీరు గార్చే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మడకం యాకోబును కొట్టి గాయపరిచిన ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో రానున్న రోజుల్లో ప్రజా సంఘాలతో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని రామ్మోహన్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# రక్తపోటును నియంత్రించే సూపర్ ఫుడ్ ఇదొక్కటే.. రోజూ తింటే మీ శక్తి రెట్టింపు!

సగ్గుబియ్యం.. చాలామందికి ఇష్టమైన ఆహారం. వీటిని పాయసం, కిచిడీ, వడలు వంటి వివిధ రకాల వంటకాల్లో ఉపయోగిస్తారు. సగ్గుబియ్యం చూడటానికి తెల్లగా గుండ్రంగా ఉంటాయి. ఇవి మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిలో పిండి పదార్థాలు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. సగ్గుబియ్యం తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.శక్తిని పెంచుతుంది: సగ్గుబియ్యంలో పిండి పదార్థాలు అధికంగా ఉంటాయి. ఇవి శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి. శారీరక శ్రమ చేసేవారికి, క్రీడాకారులకు ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. నీరసంగా అనిపించినప్పుడు సగ్గుబియ్యంతో చేసిన ఆహారం తీసుకోవడం వల్ల తక్షణ శక్తి లభిస్తుంది. దీనిలో ఫైబర్ కూడా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. మలబద్ధకం సమస్యతో బాధపడేవారికి ఇది ఒక మంచి ఆహారం. సగ్గుబియ్యం తేలికగా జీర్ణమవుతుంది. కాబట్టి కడుపు నొప్పి, అజీర్తి వంటి సమస్యలు ఉండవు.ఎముకలను బలంగాచేస్తుంది: సగ్గుబియ్యంలో కాల్షియం, ఐరన్ మరియు విటమిన్ కె వంటి ఖనిజాలు ఉంటాయి. ఇవి ఎముకలను బలంగా చేయడానికి సహాయపడతాయి. పిల్లలకు, వృద్ధులకు ఇది చాలా మంచి ఆహారం. ఎముకల సాంద్రతను పెంచడానికి సగ్గుబియ్యం ఉపయోగపడుతుంది. దీనిలో కేలరీలు అధికంగా ఉంటాయి. బరువు పెరగాలనుకునే వారికి ఇది ఒక మంచి ఎంపిక. బలహీనంగా ఉన్నవారు సగ్గుబియ్యంతో చేసిన ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల ఆరోగ్యకరమైన బరువును పొందవచ్చు. రక్తపోటును నియంత్రిస్తుంది: సగ్గుబియ్యంలో పొటాషియం ఉంటుంది.ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. అధిక రక్తపోటు సమస్యతో బాధపడేవారికి ఇది ఒక ఆరోగ్యకరమైన ఆహారం. ఇది రక్తనాళాలను వెడల్పు చేసి రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. సగ్గుబియ్యంలో ఫోలిక్ యాసిడ్ ఉంటుంది. ఇది గర్భిణీ స్త్రీలకు చాలా అవసరం.

# అంధకారంలో ఐదు గ్రామాలు నిర్లక్ష్య ధోరణిలో విద్యుత్ అధికారులు..





**అక్షర విజేత ఉదయగిరి:**వింజమూరు మండలం నందికుంట ఫీడర్ కు సంబంధించిన విద్యుత్కు అంతరాయం జాగిర్ వనం దగ్గర ఓ లేఔట్ లో విద్యుత్ స్తంభాల నుండి కొట్టిన ట్రిప్పర్ నిన్న రాత్రి రెండు గంటల సమయంలో ఘటన ఇప్పటివరకు పునరుద్ధరించని విద్య శాఖ అధికారులు చుట్టుపక్కల ఐదు గ్రామాల్లో విద్యుత్ లేక చంటి బిడ్డలు వృద్ధులు ఉక్కపోతతో అల్లాడుతున్న వైనం తాగుటకు వాడుకున్నటుకు నీరుడలేక అవస్థలు పడుతున్న ప్రజలు ఎన్నిసార్లు సంప్రదించినను నిర్లక్ష్యంగా వ్యవహరించిన విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది

# డయేరియా నిర్మూలానికి సూపర్ శానిటైజింగ్ నిర్వహించిన పంచాయతీ కార్యదర్శి వి అనురాధ



**గోపాలపురం అక్షర విజేత:**పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని గ్రామ కార్యదర్శి వి అనురాధ తెలిపారు. బుధవారం మండలంలోని పెద్దగూడెంలో సూపర్ శానిటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వి అనురాధ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. డ్రైనేజీలలో చెత్తాచెదారం వెయ్యకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. జెసిపితో డ్రైనేజీలలో చెత్తాచెదరని తొలగించారు. ప్రజలు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యవంతంగా జీవించవచ్చునని అన్నారు. తడి చెత్త పొడి చెత్త వేరుచేసి గ్రీన్ అంబాసిడర్ కు అందించాలని అన్నారు. త్రాగునీరు కాచి చల్లార్చిన త్రాగాలని సూచించారు. ఉష్ణోగ్రతలు పెరిగిపోవడంతో వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సెక్రటరీ సిహెచ్ జీవన్, వెల్ఫేర్ అసిస్టెంట్ పుష్ప వాణి, డిజిటల్ అసిస్టెంట్ డి సురేష్ కృష్ణ, మహిళా కానిస్టేబుల్ లావణ్య తెలుగుదేశం పార్టీ నాయకులు దాసరి రవి తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు వారో త్సవాలు వద్దు ఆదివాసి గిరిజనుల అభివృద్దే ముద్దు



**అక్షరవిజేత, కొయ్యూరు :** అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలంలోని బూదరాళ్ల పంచాయతీ పరిధిలోని మారుమూల గ్రామమైన గరిమండ వారపు సంతలో మంగళవారం రోజున మావోయిస్టులకు వ్యతిరేకంగా ర్యాలీ జరిగింది. వారపు సంతకు వచ్చిన పలు గ్రామాల గిరిజనులు మావోయిస్టులకు వ్యతిరేకంగా స్వచ్ఛందంగా ర్యాలీ నిర్వహించారు. మావోయిస్టు వారోత్సవాలు వద్దు, గిరిజనుల అభివృద్ధే ముద్దు అంటూ నినాదాలు చేశారు. మావోయిస్టులారా ఎవరి కోసం ఈ వారోత్సవాలు, ఎందుకు కట్టాలి స్థూపాలు అంటూ ర్యాలీ నిర్వహించారు.

# పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన ఫ్లయింగ్ స్క్వాడ్ పనసల ప్రసాద్ మంతి సత్యనారాయణ





**అక్షరవిజేత, కొయ్యూరు :** అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండల కేంద్రంలో పదవ తరగతి పరీక్ష కేంద్రాలను సందర్శించిన ఫ్లయింగ్ స్క్వాడ్ పనసల ప్రసాద్, దుమంతి సత్య నారాయణ, ఆశ్రమ పాఠశాల, గురుకుల పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలను విజిట్ చేశారు ఈ కార్య క్రమంలో కొయ్యూరు ఎంఈఓ రాంబాబు పాల్గొన్నారు. వివరల్లోకి వెళితే! కొయ్యూరు మండల పరీక్ష కేంద్రాలను సందర్శించిన కొయ్యూరు సీఐ వెంకటరమణ మార్చి 19 అల్లూరు జిల్లా కొయ్యూరు మండలం కేంద్రంలో పదవ తరగతి పరీక్ష కేంద్రాలను బుధవారం కొయ్యూరు సీఐ వెంకటరమణ. ఆశ్రమ పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, గురుకుల పాఠశాలను, సందర్శించి పరీక్ష కేంద్రాల దగ్గరలో బయట వ్యక్తులను ఎవరిని ఉంచవద్దని సిబ్బందికి తెలిపారు.

# దేశం పేరు విషయంలో కేంద్రప్రభుత్వానికి హైకోర్టు కీలక సూచన

**ఢిల్లీ :**రాజ్యాంగాన్ని సవరించి దేశం పేరును "ఇండియా" నుండి "భారత్" లేదా "హిందూస్థాన్"గా మార్చాలన్న 2020 నాటి సుప్రీంకోర్టు ఆదేశాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేయకపోవడంపై ఢిల్లీ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ మేరకు దాఖలైన పిటిషన్‌ను విచారించిన హైకోర్టు, సుప్రీంకోర్టు ఆదేశాలను తక్షణమే అమలు చేయాలని కేంద్రాన్ని ఆదేశించింది. "ఇండియా" అనే పేరు వలసవాద కాలం నాటిదని, "భారత్" అనే పేరు దేశ చరిత్ర , సంస్కృతిని ప్రతిబింబిస్తుందని పిటిషనర్ కోర్టుకు తెలిపారు.

"ఇండియా" అనే పదాన్ని "భారత్" లేదా "హిందూస్థాన్"తో భర్తీ చేసే అభ్యర్థనను పరిశీలించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను వెంటనే పాటించాలని ఢిల్లీ హైకోర్టు కేంద్రాన్ని ఆదేశించింది. ఈ కేసులో పిటిషనర్ తన పిటిషన్‌ను ఉపసంహరించుకోవడానికి కూడా జస్టిస్ సచిన్ దత్తా అనుమతి మంజూరు చేశారు. 2020లో సుప్రీంకోర్టు ఈ విషయాన్ని పునఃపరిశీలించాలని ప్రభుత్వాన్ని కోరినప్పటికీ, ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. దేశం




పేరు మార్చాలని అనేక విజ్ఞప్తులు వచ్చినా ప్రభుత్వాలు పట్టించుకోలేదని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందన రాకపోవడంతో ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించక తప్పలేదని పిటిషనర్ పేర్కొన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 1ని సవరించాలని కేంద్రాన్ని ఆదేశించాలని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టును కోరారు. "ఇండియా" అనే పేరు వలస పాలన వారసత్వమని, ఇది దేశ నాగరికత మరియు నైతికతను పూర్తిగా ప్రతిబింబించదని, అయితే "భారత్" దాని సాంస్కృతిక మరియు చారిత్రక గుర్తింపులో లోతుగా పాతుకుపోయిందని వారు కోర్టుకు వివరించారు. 1948 నవంబర్ 15న రాజ్యాంగ సభలో జరిగిన చర్చల సందర్భంగా దేశం పేరును "భారత్" లేదా "హిందూస్థాన్"గా మార్చడంపై విస్తృతమైన చర్చలు జరిగాయని పిటిషనర్ గుర్తు చేశారు. అయితే, రాజ్యాంగంలోని తుది ముద్రణలో రెండు పేర్లను అలాగే ఉంచారు, ఈ సమస్యను పరిష్కరించకుండా వదిలివేశారు. "భారత్"ను దేశం యొక్క ఏకైక పేరుగా నిర్ధారించడం ద్వారా "ఇండియా" స్థానంలో "భారత్" లేదా "హిందూస్థాన్"ను పెట్టాలని పిటిషనర్ కోర్టును అభ్యర్థించారు. 2020లో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేసేలా చూడాలని వారు కోరారు. పిటిషనర్ తరపు సీనియర్ న్యాయవాది సంజీవ్ సాగర్ వాదనలతో ఏకీభవించిన ఢిల్లీ హైకోర్టు, "ఇండియా" స్థానంలో "భారత్" లేదా "హిందూస్థాన్" అని పెట్టాలని సుప్రీంకోర్టు తీర్పును అనుసరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

# వివేకా కేసులో మరో ట్విస్టు : ప్రాణహాని అంటూ నిందితుడు ఫిర్యాదు



**కడప :**మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో మరో ట్విస్టు చోటుచేసుకుంది. తనకు ప్రాణహాని ఉందని రక్షణ కల్పించాలని కోరుతూ హత్య కేసులో కీలక నిందితుడు సునీల్ యాదవ్ కడప ఎస్పీని కలిశారు. తన సహ నిందితులతోనే తనకు ముప్పు పొంచివుందని ఆయన ఆరోపించడం సంచలనం రేపుతోంది. ఇప్పటి ఈ కేసులో ఆరుగురు సాక్ష్యులు మరణించారు. నిందితుల్లో దస్తగిరి అప్రూవర్ గా మారాడు. ఇప్పుడు నిందితులు కూడా ప్రాణహానిపై ఆందోళన వ్యక్తం చేయడంతో అసలేం జరుగుతుందనేది చర్చనీయాంశమవుతోంది. మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసు అనేక మలుపులు తిరుగుతోంది. హత్య జరిగి ఆరేళ్లు అయినా కేసు విచారణ మొదలు కాలేదని హతుడి కుమార్తె వైఎస్ సునీతారెడ్డి ఒక వైపు న్యాయపోరాటం చేస్తుండగా, మరోవైపు కీలక సాక్ష్యులు మరణాలు సంభవిస్తున్నాయి. ఈ అనుమానాస్పద మరణాలపై ప్రభుత్వం ప్రత్యేక విచారణకు ఆదేశించింది. అయితే ఇప్పుడు సాక్ష్యులే కాకుండా హత్య కేసులో నిందితులు కూడా తమ ప్రాణాలకు ముప్పు ఉందని, సహ నిందితులపై ఆరోపణలు చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేయడం చర్చనీయాంశమవుతోంది. వివేకా హత్య కేసులో నిందితుడైన సునీల్ యాదవ్ తాజాగా కడప ఎస్పీని కలిశారు. వివేకా హత్య కేసులో నిందితులు జైల్లో తనను బెదిరించినట్లు ఆరోపించాడు. తాను మాట్లాడే విషయాలు కొందరికి నచ్చడం లేదని, వైసీపీకి చెందిన కొందరు నేతలు కూడా బెదిరిస్తున్నారని ఏకరువు పెట్టాడు. 'హత్య'లో తన క్యారెక్టర్ ను క్రూరంగా చూపారని, నిందితులు 8 మందిని ఎందుకు చూపలేదని ప్రశ్నించారు. ఇక సునీల్ నాయక్ ఫిర్యాదుతో వివేకా హత్య కేసు చాలెంజింగ్ గా మారింది. ఈ కేసును దర్యాప్తు చేస్తున్న సీబీఐ కోర్టులో చార్జిషీటు వేయాల్సివుంది. మరోవైపు తాజా ఘటనపై ఏపీ ప్రభుత్వం ప్రత్యేక పోలీసు విచారణకు ఆదేశించింది. గత ఐదేళ్లలో ఎన్నో మలుపులు తిరిగిన వివేకా హత్య కేసుకు ఇప్పటికైనా ముగి ంపు ఉంటుందా? లేదా? అనేది ఉత్కంఠ రేపుతోంది. ఈ కేసులో ప్రతిపక్ష పార్టీకి చెందిన రేపుతోంది.

# ఊరిస్తున్న ఐదు ఎమ్మెల్సీ ఖాళీలు

**గుంటూరు :**వైసీపీ నుంచి మరో వికెట్ అవుట్ అయింది. వైఎస్సార్ కుటుంబానికి అత్యంత సన్నిహితంగా మెలిగిన గుంటూరు జిల్లాకు చెందిన మర్రి రాజశేఖర్ తన ఎమ్మెల్సీ పదవికి వైసీపీకి రాజీనామా చేసి షాక్ తినిపించారు. దీంతో శాసన మండలిలో వైసీపీ నుంచి రాజీనామాలు అయిదుకు చేరుకున్నాయి. ఏపీలో వైసీపీ ఓటమి పాలు అయి కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ఇది అయిదవ రాజీనామా గా చూడాలి. మొదట పోతుల సునీత రాజీనామా చేశారు. ఆ తరువాత కళ్యాణ చక్రవర్తి, కర్రి పద్మశ్రీ, జయమంగళ వెంకట రమణ వరసగా రాజీనామాలు చేశారు. ఇపుడు మర్రి రాజశేఖర్ వంతు వచ్చింది. ఆయన రాజీనామాతో పాంచ్ పటాకా పేలింది. ఇదిలా ఉంటే మొదట రాజీనామా చేసిన వారి రాజీనామాలే ఆమోదం కాలేదు. చైర్మన్ పరిశీలన కోసం అక్కడే ఉన్నాయి. దాంతో చాలా కాలం క్రితమే ఖాళీ అయి ఈ సీట్లకు ఎన్నికలు జరగాల్సి ఉన్నా చైర్మన్ నిర్ణయం కోసం ఆగిపోయాయి. చైర్మన్ విచక్షణతను ఎవరూ ప్రశ్నించజాలరు. అందువల్ల ఆయన తన వద్దకు వచ్చిన రాజీనామాలను ఆమోదించలేదు దానికి ఒక నిర్దిష్ట కాల పరిమితి అయితే లేదు. దాంతోనే వైసీపీ ఊపిరి



పీల్చుకుంటోంది. నిజానికి కూటమి అధికారంలోకి వచ్చిన నాటికి శాసన మండలిలో వైసీపీ బలం మొత్తం 58 మంది సభ్యులు ఉండే కౌన్సిల్ లో 38గా ఉండేది. ఇపుడు చూస్తే అది కాస్తా 33కి పడిపోయింది. అయినా సరే ఈ రోజుకీ వైసీపీదే మెజారిటీగా ఉంది.ఎరో వైపు కూటమి బలం 15 పై దాటింది. వైసీపీ నుంచి రాజీనామా చేసిన ఎమ్మెల్సీల పదవులు ఖాళీ అయితే అవన్నీ గుత్తమొత్తంగా కూటమి ఖాతాలోకి వెళ్తాయని అంటున్నారు. దాంతో కూటమి వైపు నుంచి ఉన్న ఆశావహులకు ఈ పదవులు ఊరిస్తున్నాయని అంటున్నారు. వైసీపీలో ఉండమని చెబుతూ ఎమ్మెల్సీ పదవులను వదులుకుంటున్నారు. ఆ మీదట వారు కౌన్సిల్ కి కూడా వెళ్లడం లేదు. అయితే వారి రాజీనామాలు ఆమోదం పొందనంతవరకూ వారంతా వైసీపీ వారి కిందకే లెక్క.

ఈ టెక్నికల్ రీజన్స్ ఉన్నాయి. చైర్మన్ వారి రాజీనామాలు ఎపుడు ఆమోదిస్తారు అన్నది ఆయన విచక్షణ మీద ఆధారపడి ఉంటుంది. అయితే ఈ ఖాళీలు ఏర్పడితే ఆ పదవులను చేపట్టాలని కూటమిలోని చాలా మంది చూస్తున్నారు మరో వైపు వైసీపీ నుంచి రాజీనామా చేసి బయటకు వచ్చీ వారు తిరిగి కూటమి పార్టీల్లో చేరి తమ ఎమ్మెల్సీ పదవులు ఆ పార్టీ ఖాతాల నుంచి అందుకోవాలని చూస్తున్నారు అని అంటున్నారు

ఏది జరగాలన్నా కూడా రాజీనామాలు ఆమోదం పొందడం అన్నది తప్పనిసరి. అది ఎపుడు జరుగుతుంది అంటే ఎవరూ చెప్పలేరు. ఇంకో వైపు ఊస్తే ఈ రాజీనామాలు ఆమోదం పొందడమే తరువాయి మరింత మంది రాజీనామాలు చేయడానికి సిద్ధంగా ఉన్నారని అంటున్నారు. ఏది ఏమైనా వైసీపీ వైపు నుంచి కూటమి వైపుగా పరుగులు పెడుతున్న వారి విషయంలో కలవరపడుతున్నా అని అంటున్నారు.

# భగ్గుమంటున్న వైసీపీ.. అక్కడ కూడా వైఎస్ఆర్ పేరు తొలగింపు

**వైఎస్ఆర్ జిల్లా :**ఏపీలో రాజకీయాలు మరోసారి హీటెక్కాయి. వైఎస్ఆర్ పేరును తొలగిస్తూ కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు తీవ్రవివాదాస్పదంగా మారుతున్నాయి. ఇటీవల ఏపీ ప్రభుత్వం వైఎస్ఆర్ జిల్లా పేరును.. వైఎస్ఆర్ కడప జిల్లాగా మారుస్తూ సర్కారు నిర్ణయం తీసుకుంది. అలానే కృష్ణా జిల్లాలోని వైఎస్ఆర్ తాడిగడప మున్సిపాలిటీ పేరును.. తాడిగడప మున్సిపాలిటిగా మార్చారు. ఈ రెండు వ్యవహారాల విషయంలోనే వైసీపీ, కూటమి శ్రేణుల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఈ క్రమంలోనే ఇప్పుడు ఏకంగా మరోచోట వైఎస్ఆర్ పేరును తొలగించడం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. విశాఖపట్నం స్టేడియం పేరు మార్పు..

విశాఖపట్నంలోని వైఎస్ఆర్ ఏసీఏ - వీడీసీఏ స్టేడియం పేరును ఏసీఏ- వీడీసీఏ స్టేడియంగా మార్చినట్లు వైసీపీ శ్రేణులు ఆరోపిస్తున్నారు. రాత్రికి రాత్రే బోర్డులను సైతం మార్చేశారంటూ విమర్శలు గుప్పిస్తున్నారు. అంతే కాకుండా వైజాగ్ ఫిల్మ్ నగర్ క్లబ్‌లోని గార్డెన్ కు ఉన్న వైఎస్ఆర్ పేరును కూడా గతంలో తొలగించారని గుర్తు




చేస్తున్నారు. ఈ క్రమంలోనే వైఎస్ఆర్ పేరు విషయంలో ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని వైసీపీ నేతలు ఫైర్ అవుతున్నారు.

ఏపీలో కూటమి సర్కార్ కక్ష సాధింపులు పీక్ స్టేజ్‌కు చేరుకున్నాయని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మండిపడ్డారు. వైఎస్ఆర్ పేరును గోడల మీద, స్టేడియం మీద చెరిస్తారేమో కానీ ప్రజల గుండెల్ మాత్రం చెరపలేరని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ కక్ష్య పూరిత చర్యలకు నిరసనగా గురువారం ఉదయం 10 గంటలకి స్టేడియం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్టు వెల్లడించారు. మహానేత పేరు వింటేనే కూటమి నేతలకు వెన్నులో వణుకు పుడుతోందని అన్నారు. మరోవైపు కూటమి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలో విధ్వంసం పెరిగిపోయిందని వైసీపీ మాజీ ఎమ్మెల్యే కోరముట్ల శ్రీనివాసులు అన్నారు. కోడుమూరులో, నాగార్జున యూనివర్సిటీలో వైఎస్ విగ్రహాన్ని ధ్వంసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ తరహా కవ్వింపు చర్యలు మానుకోవాలని.. పేరును తొలగించవచ్చు కానీ మహానేతపై ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని చెరపలేరని వ్యాఖ్యానించారు.

# విశాఖ నుంచి రెండు ప్రధాన ఎక్స్ ప్రెస్ రైళ్లు రద్దు

**విశాఖ :**రైల్వే అధికారులు కీలక ప్రకటన చేసారు. విశాఖ నుంచి సికింద్రాబాద్ వైపు ప్రధాన రైళ్ల రూట్లలో మార్పులు చేసారు. కాగా, తాజాగా రెండు ప్రధాన ఎక్స్ ప్రెస్ రైళ్ల రద్దు పైన అప్డేట్ ఇచ్చారు. విశాఖ నుంచి సికింద్రాబాద్ తో పాటుగా పలు ప్రాంతాలకు ప్రధాన రైళ్లు రాకపోకలు సాగిస్తున్నాయి. ఇప్పటికే సికింద్రాబాద్ కు వచ్చే పలు రైళ్లను చర్లపల్లికి పరిమితం చేసారు. తాజాగా విశాఖ నుంచి నడిచే రెండు ప్రధాన రైళ్లను రద్దు చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.రెండు రైళ్ల రద్దుసామర్లకోట - రావికంపాడు మధ్యన ఆటో మేటిక్ బ్లాక్ సిగ్నలింగ్ వ్యవస్థకు సంబంధించి నాన్ ఇంటర్ లాకింగ్ పనుల కారణంగా సింహాద్రి, ఉదయ్ ఎక్స్ ప్రెస్ లను రద్దు చేస్తున్నట్లు అధికారు లు ప్రకటించారు. ఈ నెల 23,24 తేదీల్లో గంటూరు - విశాఖ సింహాద్రి ఎక్స్ ప్రెస్ అదే విధంగా ఈ నెల 24,25 తేదీల్లో విశాఖ - గుంటూరు సింహాద్రి .. 24న ఉదయ్ ఎక్స్ ప్రెస్ ను రెండు వైపు లా రద్దు చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రయాణీకులు ఇప్పటికే రిజర్వేషన్ చేయించుకు న్న వారు ఈ మార్పులు గమనించాలని అధికారులు సూచించారు. తాజాగా రైల్వే అధికారులు సికింద్రాబాద్ కు రాకపోకలు సాగించే నాలుగు ప్రధాన రైళ్లను చర్లపల్లి వరకే నడుపుతున్నారు. ఇక, ఇప్పుడు విశాఖ నుంచి లింగంపల్లికి



రాకపోక లు సాగించే ప్రధాన ఎక్స్‌ప్రెస్ రైలుకు సికింద్రాబాద్ లో స్టాపు ను రద్దు చేసారు. జన్మభూమి ఇక నుంచి రైల్వే శాఖ మరో కీలక ప్రకటన చేసింది. విశాఖపట్నం-లింగంపల్లి-విశాఖపట్నం మధ్య నడిచే జన్మభూమి ఎక్స్‌ప్రెస్ కు సికింద్రాబాద్‌లో స్టాప్‌ను రద్దు చేశారు. ఏప్రిల్ 25 నుంచి ఇది అమల్లోకి వస్తుందని రైల్వే అధికారులు తెలిపారు. ఈ రైలును చర్లపల్లి-అమ్ముగూడ-సనత్‌నగర్ మీదుగా శాశ్వత ప్రాతిపదికన దారి మళ్లిస్తున్నట్లు చెప్పారు. ఏప్రిల్ 25 నుంచి సికింద్రాబాద్, బేగంపేట్ స్టేషన్ల వైపు వెళ్లదని అధికారులు తెలిపారు.

రాకపోకల్లో మార్పులుఇక.. విశాఖ - సికింద్రాబాద్ మధ్య నడిచే వందేభారత్ కు డిమాండ్ పెరుగుతోంది. ఈ రైలుకు కొద్ది రోజుల క్రితం కోచ్ ల సంఖ్య పెంచారు. ఇంకా రద్దీ కొనసాగుతోంది. ఈ రైలు నిత్యం ఆలస్యంగా నడుస్తుండటం పైన ప్రయాణీకుల్లో అసహనం కనిపిస్తోంది. ఈ వందేభారత్ కోసం ఈ మార్గంలో నడిచే పలు రైళ్లు ఆలస్యం అవుతున్నాయనే విమర్శలు ఉన్నాయి. సికింద్రాబాద్ స్టాపు రద్దు చర్లపల్లి రైల్వే స్టేషన్ అందుబాటులోకి రావటంతో సికింద్రాబాద్ కు రాకపోకలు సాగించే పలు ప్రధాన రైళ్ల రాకపోకల్లో మార్పులు చేసారు. అందులో భాగంగా విశాఖ, చెన్నై నుంచి పలు రైళ్లల్లో ఈ కొత్త నిర్ణయాలు అమల్లోకి తెస్తున్నారు.

## మహిళలకు ఉచిత బస్సు అమలు పై బిగ్ అప్డేట్

**అమరావతి :**ఏపీ ప్రభుత్వం హామీల అమలు పైన కసరత్తు చేస్తోంది. 2025-26 వార్షిక బడ్జెట్ లో తల్లికి వందనం తో పాటుగా అన్నదాత సుఖీభవ అమలు కోసం నిధులు కేటాయించింది. మే నెలలో తల్లికి వందనం అమలు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. అన్నదాత సుఖీభవ మూడు విడతల్లో చెల్లించేలా నిర్ణయం తీసుకున్నారు. ఇక, ఇప్పుడు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలు పైన ప్రభుత్వం అధికారుల నుంచి నివేదిక కోరింది. క్షేత్ర స్థాయిలో కసరత్తు జరుగుతోంది. ఈ పథకం అమలు దిశగా కార్యాచరణ సిద్దం అవుతోంది.

ఉచిత బస్సుకూటమి నేతలు ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వస్తే అమలు చేసేలా ఆరు కీలక హామీలను ప్రకటించారు. అధికారంలోకి వచ్చిన తరువాత ఏడాదికి మూడు గ్యాస్ సిలండర్లతో పాటుగా.. బడ్జెట్ లో మరో రెండు పథకాలకు నిధులు కేటాయించారు. ఇప్పుడు



మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పైన కసరత్తు చేస్తున్నారు. తాజాగా మండలిలో మంత్రి సంధ్యారాణి తాము ఇచ్చిన హామీ మేరకు మహిళలకు జిల్లాల పరిధిలో ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తామని వెల్లడించారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ఈ పథకం అమలు భారం.. తీసుకోవాల్సిన చర్యల పైన అధికారుల నుంచి ప్రభుత్వం నివేదిక తీసుకుంది.

ఆ తరువాత పొరుగు రాష్ట్రాల్లో ఈ పథకం అమలు తీరు పైన అధ్యయనం కోసం ముగ్గురు మంత్రులతో కమిటీ నియమించారు. ఇప్పటికే మంత్రులు తెలంగాణ, కర్ణాటకలో పర్యటించి ఈ పథకం అమలును పరిశీలించారు. అధికారులు ఇచ్చిన నివేదికలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలుచేస్తే మహిళా ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరిగిపోతుందని, అదనంగా 2,000ల కొత్త బస్సులు అవసరమని అధికారులు అంచనా వేశారు. చాలాకాలంగా ఉద్యోగ నియామకాలు లేక, పదవీ విరమణల కారణంగా ఆర్టీసీలో డ్రైవర్ల కొరత వేధిస్తోంది. కొత్తగా 3,500 మంది వరకు డ్రైవర్ పోస్టులు భర్తీ చేయాలని నివేదికలో పేర్కొన్నారు.

ఆర్టీసీ పై భారంమహిళలకు ఉచిత ప్రయాణం అమలుతో ఆర్టీసీకి నెలకు రూ.250 నుంచి రూ.260 కోట్ల వరకు రాబడి కోల్పోనుంది. ఈ మొత్తాన్ని ప్రభుత్వం ప్రతినెలా సర్దుబాటు చేయాల్సి ఉంటుందని తేల్చారు. ప్రస్తుతం ఆర్టీసీకి ప్రతినెలా వచ్చే రాబడిలో 25 శాతం అంటే దాదాపు రూ.125 కోట్లను సర్కార్ తీసుకుంటోంది. ఇకపై ఆ మొత్తాన్ని ప్రభుత్వం తీసుకోకూడదని, అలాగే మిగిలిన రూ.125 నుంచి రూ.135 కోట్లను అదనంగా ప్రభుత్వమే, ఆర్టీసీకి చెల్లించాల్సి ఉంటుందని అంచనా వేస్తున్నారు. దీంతో, కొత్త సంత్సరంలో ఈ పథకం అమలు చేసేందుకు ప్రభుత్వం ముందస్తు కరసరత్తు చేస్తోంది. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తరువాత ఈ పథకం పైన అధికారికంగా నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తోంది.

# ఇవేం ఎండల్రా సామి ఏపీలో అక్కడ అత్యధిక ఉష్ణోగ్రత

**చిత్తూరు :**ఏపీలో రోజురోజుకూ ఎండ తీవ్రత అధికమౌతోంది. ఉక్కపోత జనాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. నడి వేసవి రాకముందే రోళ్లు పగిలేలా ఎండలు కాస్తోన్నాయి. ప్రజలు రోడ్ల మీదికి రావాలంటే హడలిపోయే పరిస్థితి నెలకొంది. ఇది ఇప్పట్లో ఆగేలా కనిపించట్లేదు. ముమ్ముందు ఎండ తీవ్రత మరింత పెరిగే అవకాశాలు లేకపోలేదు. ఇప్పటికే రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రత దిమ్మతిరిగేలా చేస్తోంది. రికార్డుస్థాయిలో టెంపరేచర్ నమోదవుతోంది. 40 డిగ్రీల ఎండ కాయడం సాధారణమైపోయింది. చిత్తూరు నుంచి శ్రీకాకుళం వరకు దాదాపు అన్ని ప్రాంతాల్లో కూడా 40 డిగ్రీల వరకు ఉష్ణోగ్రత నమోదవుతోంది. ఈ ఎండలకు వడగాల్పులు తోడవుతున్నాయి. వేడి గాలులు మరింతగా జనాన్ని ఇబ్బందులకు గురి చేస్తోన్నాయి. ప్రత్యేకించి



రాయలసీమ జిల్లాల్లో వేడిగాలులు, ఉష్ణోగ్రత పంజా విసురుతున్నాయి. ఏప్రిల్, మే నెలల్లో ఎండ తీవ్రత 45 నుంచి 47 డిగ్రీల వరకు ఉండొచ్చనే అంచనాలు వ్యక్తమౌతోన్నాయి. మంగళవారం నంద్యాల, కర్నూలు జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. నంద్యాల జిల్లాలోని పెద్ద దేవళాపురంలో 42.7 డిగ్రీలు, కర్నూలు జిల్లా ఉలిందకొండలో 42.6 డిగ్రీల మేర పగటి ఉష్ణోగ్రత రికార్డయింది. కడప జిల్లా ఖాజీపేటలో 41.8 డిగ్రీల మేర టెంపరేచర్ నమోదైనట్లు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. నేడు మొత్తం 58 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉంది. ఇందులో శ్రీకాకుళం జిల్లా-13, విజయనగరం-18, పార్వతీపురం మన్యం-14, అల్లూరి సీతారామరాజు-3, కాకినాడ-2, తూర్పుగోదావరి-7, ఏలూరు-1 మండలాలు ఉన్నాయి. ఆయా చోట్ల వడగాల్పులు ప్రభావం చూపే అవకాశం ఉన్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. గురువారం కూడా దీని తీవ్రత కొనసాగుతుందని, 37 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని అన్నారు. ఎండ తీవ్రత సమయంలో జనం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## ఏపీలో మన మిత్ర డెడ్ లైన్ పెట్టిన నారా లోకేష్



**అమరావతి** :ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం.. పరిపాలనలో వినూత్న మార్పులకు శ్రీకారం చుట్టింది. వాట్సప్ గవర్నెన్స్‌ను ప్రవేశపెట్టింది. దీన్ని విజయవంతంగా అమలు చేస్తోంది.వివిధ రకాల సేవలు, సర్టిఫికెట్ల కోసం సంబంధిత కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన శ్రమ ఇక తప్పినట్టయింది. అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ పాలనాపరమైన సంస్కరణలకు చంద్రబాబు- పవన్ కల్యాణ్ సర్కార్ తెర తీసింది. ఈ క్రమంలో జనవరి 18వ తేదీన వాట్సప్ గవర్నెన్స్‌ను ప్రారంభించింది.దీన్ని మరింత విస్తరించాలని చంద్రబాబు నిర్ణయించారు. ప్రస్తుతం వాట్సప్ ద్వారా 161 రకాల సేవలు అందుబాటులో ఉంటోన్నాయి. వీటిని 500లకు పెంచాలంటూ ఆయన అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. అన్ని మంత్రిత్వ శాఖల కార్యదర్శులు, విభాగాధిపతులతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ మేరకు వారికి సూచనలు ఇచ్చారు.కొత్త రేషన్ కార్డులను కూడా వాట్సప్ ద్వారానే జారీ చేస్తామంటూ గతంలో ఐటీ శాఖ మంత్ర నారా లోకేష్ వెల్లడించిన విషయం తెలిసిందే. ఈ మేరకు అధికారులకు సూచనలు సైతం అప్పట్లోనే జారీ చేశారాయన. క్యూఆర్ కోడ్ ద్వారా డిజిటల్ రేషన్ కార్డులు ఇస్తామంటూ ప్రకటించారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లను 45 రోజుల్లోనే ఈ కసరత్తు పూర్తి చేస్తామనీ అన్నారు.కొత్త రేషన్ కార్డుల జారీపై అటు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సైతం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో స్పష్టతనిచ్చారు. క్యూఆర్ కోడ్‌తో కూడిన రేషన్ కార్డులను త్వరలోనే ఇవ్వబోతోన్నామని అన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఇకేవైసీ నిబంధనలను పూర్తి చేస్తామని చెప్పారు.దీనిపై తాజాగా మంత్రి నారా లోకేష్ డెడ్ లైన్ పెట్టారు. ఈ ఏడాది జూన్ 30 నాటికి 500 రకాల సేవలను ఖచ్చితంగా అమలు చేస్తామని అసెంబ్లీలో వెల్లడించారు. మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ప్లాట్‌ఫామ్ ద్వారా ఆయా ప్రభుత్వ సేవలు ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వస్తామని స్పష్టం చేశారు.

వచ్చే 100 రోజుల్లో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, వాయిస్-అనేబుల్డ్ సేవలను ప్రారంభిస్తామని నారా లోకేష్ అన్నారు. తదుపరి అసెంబ్లీ సమావేశాల నాటికి దీనికి అవసరమైన సవరణలను చేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ సేవలన్నింటినీ కూడా మరింత సులభంగా ప్రజలకు అందే ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.ప్రైవేట్ తరహాలోనే పాలన కూడా అందుబాటులో ఉండాలని నారా లోకేష్ అభిప్రాయపడ్డారు. సినిమా టికెట్లను బుక్ చేసుకోవడం లేదా ఆన్ లైన్ ఫుడ్ ఆర్డర్- డెలివరీ తరహాలో ఎందుకు సులభతరం కాకూడదని ప్రజలు కోరుకుంటోన్నారని చెప్పారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అదే తరహాలో ప్రభుత్వ సేవలను ప్రజలకు అందుబాటులో తీసుకొస్తామని అన్నారు.

## మోదీని మళ్లీ ప్రశంసించిన కాంగ్రెస్ సీనియర్ నేత

**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ మరోసారి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రశంసించారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధంపై భారత్ వైఖరిని మొదట్లో తాను విమర్శించానని, అయితే మూడేళ్ల తర్వాత భారత్ వైఖరి చెల్లుబాటు అయిందని అన్నారు. భారత వైఖరిని విమర్శించి తాను ఒక మూరు?డిలా మిగిలానని అన్నారు. ప్రపంచానికి శాంతి అనేది చాలా కీలకమని, యుద్ధరంగంలో శాంతి సాధ్యం కాదని నరేంద్ర మోదీ అనేవారని, చాలా తక్కువ దేశాలకు సాధ్యమయ్యే శాశ్వత శాంతిని తీసుకువచ్చే స్థితిలో ప్రస్తుతం మన దేశం ఉందని అన్నారు."రష్యా-ఉక్రెయిన్ మధ్య శాంతి ప్రపంచానికి చాలా కీలకం. కదనరంగంలో శాంతి దొరకదని మన ప్రధాని చెప్పారు. శాంతి కోసం సంప్రందింపులు జరగాలన్నారు. ఇందుకు అవసరమైన ప్రక్రియ ఇప్పటికే మొదలైంది" అని శశిథరూర్ అన్నారు. కాల్పుల విరమణ గురించి మాత్రమే వాళ్లు మాట్లాడతారా, శాంతి ఒప్పందం కుదుర్చుకునే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయా అనేది తెలియదని, ఏమి జరుగుతుందో వేచిచూడాలని అన్నారు. ముందస్తు ఊహాగానాలు సరికాదన్నారు.రైసీనా డైలాగ్‌లో ప్యానల్ డిస్కషన్‌పై థరూర్ మాట్లాడుతూ, 2022లో ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్య ప్రారంభించినప్పుడు భారత్ దానిని ఖండించాలని తాను చెప్పానని అన్నారు. అప్పటి తన వాదనకు యూఎస్ చార్టర్‌లోని ఆదర్శాలే కారణమని అన్నారు. అంతర్జాతీయ వివిదాల పరిష్కరాన్ని బలాన్ని ప్రయోగించడాన్ని వ్యతిరేకించిన చరిత్ర భారత్‌కు ఉందని గుర్తుచేశారు. అంతర్జాతీయ సరిహద్దులు, సౌర్వభౌమాధికాన్ని ఎవరైనా ఉల్లంఘిస్తే భారత్ ఖండిచాల్సిందేనని, అయితే ఆరోజు రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభించినప్పుడు భారత్ ఒక స్టండ్ తీసుకోలేదని తాను విమర్శించానని, అయితే మూడేళ్ల తర్వాత తాను మూరు?డిలా మిగిలానని చెప్పారు. భారత్ వైఖరి చెల్లుబాటు అయిందని, రెండు వారాల వ్యవధిలోనే ఉక్రెయిన్, రష్యా అధ్యక్షులను మోదీ ఆలింగనం చేసుకోవడం, రెండుచోట్లా ఆమోదం పొందడం మనం చూశామని అన్నారు. చాలా తక్కువ దేశాలకు మాత్రమే సాధ్యమయ్యే శాశ్వత శాంతి తీసుకొచ్చే స్థితిలో ప్రస్తుతం మన దేశం ఉందని చెప్పారు.థరూర్ వ్యాఖ్యలను స్వాగతించిన బీజేపీరష్యా-ఉక్రెయిన్ యుద్ధంపై భారత్ వైఖరిని, తీసుకుంటున్న చొరవను శశిథరూర్ ప్రసంగించడాన్ని బీజేపీ నేతలు రవి శంకర్ ప్రసాద్, సంబిత్ పాత్ర స్వాగతించారు. శశిథరూర్ తరహాలోనే రష్యా-ఉక్రెయిన్ యుద్ధంపై భారత్ వైఖరికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ నిలవాలని కోరారు.



శశిథరూర్‌కు దౌత్యం గురించి తెలుసునని, ఆయన చాలాకాలం యూఎన్‌లో పనిచేసారని బీజేపీ నేత సంబిత్ పాత్ర అన్నారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో మోదీ అనుసరించిన విధానాన్ని శశిథరూర్ ప్రశంసించారని చెప్పారు. పదేపదే మోదీని, దేశాన్ని విమర్శించే కాంగ్రెస్ ఇతర నేతల కూడా ఆయన చూసి నేర్చుకోవాలని అన్నారు

## కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు

**న్యూఢిల్లీ, మార్చి 19:** యూపీఐ లావాదేవీలు రూ. 210 లక్షల కోట్లకు చేరుకున్నాయని కేంద్ర ఐటీ, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. రూ. 2 వేలు కంటే తక్కువ విలువ కలిగిన లావాదేవీలకు ఎలాంటి ఛార్జీ లేదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే ప్రస్తుత యూపీఐ విధానంలో కస్టమర్ బ్యాంక్, ఫిన్‌టెక్ సంస్థ, పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్, యాప్ సంస్థ ద్వారా 4 అంచెల్లో లావాదేవీలు జరుగుతున్నాయని వివరించారు. తద్వారా లావాదేవీల్లో చార్జీలను భరించాల్సి వస్తోందని పేర్కొన్నారు. రూ.1,500 కోట్లు ఇన్సెంటివ్ రూపంలో చిన్న లావాదేవీలకు చార్జి లేకుండా చేస్తున్నామన్నారు. బుధవారం న్యూఢిల్లీలో ప్రధాని మోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ సమావేశమైంది. ఈ సమావేశం ముగిసిన అనంతరం ఈ కేబినెట్‌లో తీసుకున్న పలు నిర్ణయాలను కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ విలేకర్ల సమావేశంలో వివరించారు.అలాగే ఈశాన్య రాష్ట్రమైన అసోంలోని నామ్‌రూప్ వద్ద రూ.10, 601 కోట్లతో అమ్మోనియా ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని కేంద్రం నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే బ్రహ్మపుత్రా వ్యాలీ ఫెర్టిలైజర్ ప్లాంట్‌లో అమ్మోనియా - యూరియా ఉత్పత్తి చేపడతామన్నారు.



మరోవైపు మహారాష్ట్రలో రూ.4,500. 62 కోట్లతో 6 వరుసల గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మించాలని ఈ కేబినెట్ భేటీలో నిర్ణయించినట్లు వెల్లడించారు. ఇది (పగోటే) నుంచి చౌక్ వరకు బీఓటీ పద్ధతిలో నిర్మాణం చేపడుతున్నట్లు వివరించారు.

ఇక ఈ రహదారి సరకు రవాణాలో ఎంతో ప్రయోజనకార ప్రాజెక్టుగా మారనుందని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.

# ఊహించిందే జరిగింది.. వైసీపీ వదిలేసింది.

**పల్నాడు జిల్లా** :ఏపీలో ప్రతిపక్ష వైసీపీకి నేతలు వరుసగా బై బై చెప్పేస్తున్నారు. ఒకరు తర్వాత ఒకరుగా అధికార కూటమికి దగ్గరవుతున్నారు. మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులే కాకుండా ఎమ్మెల్సీ, ఎంపీ పదవుల్లో ఉన్నవారు సైతం వైసీపీకి రాజీనామా చేస్తుండటం చర్చనీయాంశమవుతోంది. తాజాగా పల్నాడు జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ పార్టీకి తన పదవికి రాజీనామా చేశారు. ఆయన పార్టీ వీడతారంటూ చాలా కాలంగా ప్రచారం జరుగుతున్నా, సర్దిచెప్పి పార్టీలో కొనసాగేలా చేయడంలో వైసీపీ విఫలమైనట్లు భావిస్తున్నారు. నాయకులు పోతే పోనీ అన్నట్లు అధిష్టానం వైఖరి ఉండటంతోనే ఎక్కువ మంది సేఫ్ జోన్ చూసుకుంటున్నట్లు ప్రచారం జరుగుతోంది.

వైసీపీ అధికారం కోల్పోయిన తర్వాత చాలా మంది నేతలు పార్టీని వీడారు. ప్రధానంగా గత ప్రభుత్వంలో మంత్రి పదవులు నిర్వహించిన వారితోపాటు సమాన హోదా అనుభవించిన వారు సైతం పార్టీకి రాం రాం చెప్పేశారు. ఆళ్ల నాని, బాలినేని శ్రీనివాసరెడ్డి, సామినేని ఉదయభాను, కిలారి రోశయ్య ఇలా పార్టీలో క్రియాశీలంగా పనిచేసిన వారే రాజీనామా చేసి వెళ్లిపోయారు. ఇక రాజ్యసభ సభ్యులుగా ఉన్న విజయసాయిరెడ్డి,



క్రిష్ణయ్య, మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్ రావు సైతం పార్టీకి గుడ్ బై చెప్పిన విషయం తెలిసిందే. అదేవిధంగా ఎమ్మెల్సీలుగా పనిచేసిన బల్లి కల్యాణ్ చక్రవర్తి, కర్రి పద్మశ్రీ, పోతుల సునీత కూడా తమ పదవులను వదులుకున్నారు. ఇప్పుడు ఈ లిస్టులో మర్రి రాజశేఖర్ చేరారు.2004లో స్వతంత్ర అభ్యర్థిగా చిలకలూరిపేట నుంచి గెలిచిన మర్రి రాజశేఖర్ ఆ తర్వాత కాంగ్రెస్ లో చేరారు. అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డికి ప్రధాన అనుచరుడిగా మారారు. ఆ క్రమంలోనే వైసీపీ అధినేత జగన్ కు దగ్గరై ఆ పార్టీ ఆవిర్భావం నుంచి కొనసాగుతున్నారు. 2014లో చిలకలూరిపేట నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన రాజశేఖర్ ఓటమి చెందారు. 2019లో మళ్లీ పోటీ చేయాలని భావించినా, అప్పుడు టీడీపీ నుంచి వచ్చిన విడదల రజినికి వైసీపీ అవకాశం ఇచ్చింది. ఆ తర్వాత రాజశేఖర్ కు ఎమ్మెల్సీగా ఎంపిక చేసింది. అయితే 2024లో మళ్లీ ఆయన ఎమ్మెల్యేగా పోటీ చేయాలని భావించారు. ఆ సమయంలో సిట్టింగు ఎమ్మెల్యేకు టికెట్ ఇవ్వకపోయినా, రాజశేఖర్ కు కూడా వైసీపీ చాన్స్ ఇవ్వలేదు. ఆ ఎన్నికల్లో వైసీపీ ఓటమి తర్వాత మళ్లీ విడదల రజినిని తీసుకువచ్చి

చిలకలూరిపేట ఇన్చార్జిగా నియమించడంపై రాజశేఖర్ అసంతృప్తికి లోనయ్యారు. అప్పటి నుంచి ఆయన పార్టీ మారతారని ఊహాగానాలు వినిపిస్తున్నా, వైసీపీ అధిష్టానం పట్టించుకోలేదని చెబుతున్నారు. దీంతో తన దారి తాను చూసుకోవడమే బెటర్ అనుకున్న రాజశేఖర్ టీడీపీతో సంప్రదింపులు జరిపినట్లు చెబుతున్నారు. ఆయన చేరికకు టీడీపీ కూడా గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఆయన వైసీపీ నుంచి తప్పుకున్నారు.

# త్వరలో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు..



**హైదరాబాద్** :ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఎండలు మండిపోతున్నాయి. సాధారణం కంటే అదనంగా నాలుగు నుంచి ఐదు డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. 10 దాటితే ప్రజలు బయటకు వెళ్లాలంటేనే భయపడుతున్న పరిస్థితులు ఉన్నాయి. ఉదయం 10 తర్వాత నుండి సాయంత్రం 3 గంటల వరకు రోడ్లు ఇప్పుడే నిర్మానుష్యంగా దర్శనం ఇస్తున్నాయి . ఇక ఇదే సమయంలో ఎండలు మండుతున్న వేళ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కొంత ఉపశమనం కలిగించే విషయాన్ని వెల్లడించారు.త్వరలో వర్షాలువాతావరణశాఖ అధికారులు తెలంగాణ రాష్ట్రంలో మరో మూడు రోజుల్లో రాష్ట్రంలో పలుచోట్ల వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మార్చి 22వ తేదీ నుండి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు హెచ్చరించారు. ముఖ్యంగా హైదరాబాద్లో మార్చి 22వ తేదీ నుంచి మూడురోజుల పాటు వాతావరణం భిన్నంగా ఉంటుందని, ఇక తెలంగాణలోని పలు ప్రాంతాలలో ఉరుములు, మెరుపులు, వడగండ్ల వానలతో కూడిన వర్షాలు కురుస్తాయని పేర్కొన్నారు.ఇక మార్చి 22వ తేదీన సెంట్రల్ నార్త్ తెలంగాణలో ప్రారంభమై, మార్చి 23వ తేదీ, 24వ తేదీన దక్షిణ తూర్పు తెలంగాణ వరకు విస్తరించే అవకాశం ఉందని తెలిపారు. తూర్పు తెలంగాణలో తీవ్రమైన తుఫాన్లు సంభవించే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు.ఈ జిల్లాలలో ఈదురుగాలులతో కూడిన తుఫాన్లుమార్చి 22వ తేదీ మరియు మార్చి 23వ తేదీన తెలంగాణ రాష్ట్రంలోని ములుగు, మహబూబాబాద్, పెద్దపల్లి, మంచిర్యాల, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, ఆదిలాబాద్, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, నారాయణపేట, గద్వాల్ లలో ఈదురు గాలులతో కూడిన తుఫానుకు అవకాశం ఉందని వెల్లడించారు. ఇక హైదరాబాద్ నగరం తో పాటు రాష్ట్రవ్యాప్తంగా అనేక జిల్లాలలో వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు.ఈ జిల్లాలలో వడగండ్ల వాననిర్మల్, ఆసిఫాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, హనుమకొండ, సిద్దిపేట, కరీంనగర్, వరంగల్, జనగామ, యాదాద్రి, సూర్యపేట, రంగారెడ్డి, మేడ్చల్, నల్గొండ, మహబూబ్నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాలలో వడగండ్ల వానలు బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం అధికారులు హెచ్చరిస్తున్నారు.

# ఇంటికే భద్రాద్రి రామయ్య కళ్యాణ తలంబ్రాలు

**భద్రాచలం:**భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి కల్యాణం ప్రతీ ఏటా వైభవంగా నిర్వహిస్తారు. పలు ప్రాంతాల నుంచి భక్తులు తరలి వస్తారు. ఈ సారి భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉంది. దీంతో, ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. కల్యాణ తలంబ్రాల తయారీకి శ్రీకారం చుట్టారు. కల్యాణం - మహా పట్టాభిషేకం ఉత్సవాలను ఆన్ లైన్ టికెట్లు అందుబాటులోకి తీసుకొ చ్చారు. ఇదే సమయంలో ఇంటి వద్దకే భద్రాద్రి రామయ్య కళ్యాణ తలంబ్రాలు పొందే వెసులు బాటు కల్పించారు. ఈ మేరకు తాజాగా నిర్ణయం తీసుకున్నారు.కళ్యాణ వేడకభద్రాచలంలో సీతారాముల కళ్యాణ వేడుకను కనులారా వీక్షించేందుకు ప్రతీ ఏటా పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వస్తూ ఉంటారు. కల్యాణ తలంబ్రాలకు విశిష్ఠత ఉంది. ఈ సారి భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి దేవస్థానంలో ఏప్రి ల్ 6, 7 తేదీల్లో జరగనున్న శ్రీ సీతారాముల కల్యాణం, మహా పట్టాభిషేకం ఉత్సవాలకు ఆన్‌లైన్‌లో టికెట్లు అందుబాటులో ఉంచారు. స్వామి వారి కల్యా ణ తలంబ్రాల తయారీకి శ్రీకారం చుట్టనున్నారు. ఈ ఏడాది 300 క్వింటాళ్లకు పైగా తలంబ్రాలు



సిద్ధం చేసి భక్తులకు అందజేయాలనే లక్ష్యలతో దేవస్థానం అధికారులు చేశారు. ఇందులో భాగం గా 25 క్వింటాళ్ల తలంబ్రాలను ముత్తైదువుల సమక్షంలో భక్తులతో కలిసి తయారు చేస్తున్నారు.ఈ నెల 30న శ్రీరామ నవమి కల్యాణ బ్రహ్మోత్సవాలు భద్రాచలంలో ప్రారంభం కానున్నాయి. కాగా, ఏప్రిల్ 2న ధ్వజపట లేఖనం, 3న గరుడాధివాసం, 4న అగ్నిప్రతిష్ఠ, 5న ఎదుర్కోలు, 6న కల్యాణం, 7న పట్టాభిషేకం, 8న సదస్యం, 12న చక్రతీర్థం ఉత్సవాలు జరుపుతారు. ఇక, మే 22న హనుమజ్జయంతి జరుగనుంది. భద్రాచలం స్వయంగా వెళ్లలేని భక్తులకు స్వామి వారి కల్యాణ తలంబ్రాలు అందించేందుకు తెలంగాణ దేవాదాయ శాఖ - టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. భక్తులకు రామయ్య తలం బ్రాలను నేరుగా వారి ఇంటికే చేర్చే కార్యక్ర మానికి శ్రీకారం చుట్టింది. తలంబ్రాల బుకింగ్ విధానం గురించి ఆర్టీసీ ఎండీ సజ్జనార్ క్లారిటీ ఇచ్చారు. బుకింగ్ పోస్టర్ ఆవిష్కరించారు.హోం డెలివరీభద్రాచలంలో సీతారాముల కళ్యాణోత్సవం పూర్తయిన తర్వాత బుకింగ్ చేసుకున్న భక్తులకు తలంబ్రాలు హోం డెలివరీ చేస్తారు. రాములోరి తలంబ్రాలు కావాలని కోరుకునే భక్తులు టీజీ ఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ కేంద్రాలు లేదా సంస్థ వెబ్‌సైట్ ఓపెన్ చేసి రూ.151 చెల్లించి మీ పూర్తి వివరాలు నమోదు చేసుకోవాలి. భక్తులు సంస్థ మార్కె టింగ్ ఎగ్జి క్యూటివ్‌లను సంప్రదించిన అయినా నేరుగా ఆర్డర్ చేయవచ్చు. భక్తులు తలంబ్రాల సేవ పొందాల నుకుంటే టీజీ ఎస్ఆర్టీసీ కాల్ సెంటర్ ఫోన్ నెంబర్లు 040-69440000, 04 0-69440069లను సంప్రదించాలని అధికారులు సూచించారు.

# తిరుమలలో ఆకస్మిక తనిఖీలు

**తిరుమల:** తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. మంగళవారం నాడు 65,487 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారిలో 23,909 మంది తలనీలాలు సమర్పించారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 4.75 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది.వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 22 కంపార్ట్‌మెంట్లు భక్తులతో నిండిపోయాయి. టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి 18 నుంచి 20 గంటల సమయం పట్టింది. కంపార్ట్‌మెంట్లు, క్యూ లైన్లల్లో ఉన్న వారికి టీటీడీ సిబ్బంది అన్నప్రసాదం, మజ్జిగ, మంచినీరు, అల్పాహారాన్ని పంపిణీ చేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురువారం తిరుమలకు రానున్నారు. భార్య భువనేశ్వరి, కుమారుడు, మంత్రి నారా లోకేష్, కోడలు నారా బ్రాహ్మణి, మనవడు దేవాన్ష్‌తో కలిసి తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామివారి దర్శించుకోనున్నారు. సాయంత్రం తిరుమలకు చేరుకుంటుంది చంద్రబాబు కుటుంబం. పద్మావతి అతిథి గృహంలో బస చేస్తుంది.ఆ మరుసటి రోజు అంటే 21వ తేదీన తెల్లవారు జామున చంద్రబాబు, ఆయన కుటుంబ సభ్యులు శ్రీవారి సేవలో పాల్గొననున్నారు. 21వ తేదీన దేవాన్ష్ పుట్టినరోజు కావడం వల్ల ఆ ఒక్కరోజు తిరుమల శ్రీవారి భక్తుల భోజనానికి అయ్యే మొత్తం ఖర్చును చంద్రబాబు భరించనున్నారు.దీనికి అవసరమైన ఒకరోజు మొత్తం ఖర్చు 44 లక్షల రూపాయలను టీటీడీ



శ్రీవేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్ట్‌కు విరాళంగా అందించనున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు కుటుంబ సభ్యులు తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించనుంది.ఈ పర్యటన నేపథ్యంలో టీటీడీ అదనపు కార్యనిర్వహణాధికారి సీహెచ్ వెంకయ్య చౌదరి ఈ మధ్యాహ్నం మాతృశ్రీ తరిగొండ వెంగవ ాంబ అన్న ప్రసాద కేంద్రంలో తనిఖీలు నిర్వహించారు. టీటీడీ విజిలెన్స్, ఇంజినీరింగ్, గార్డెన్, అన్న ప్రసాద విభాగం అధికారులకు పలు సూచనలు ఇచ్చారు.చంద్రబాబు పర్యటన సందర్భంగా ఎలాంటి లోపాలు తలెత్తకూడదని, దీనికి వెంకయ్య చౌదరి అన్నారు.

Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL/2021/81079 ,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com